పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవ తెలంగాణ-అంబర్‌పేట



అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అంబర్ పేట డివిజన్, పటేల్ నగర్‌లో అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్‌తో కలిసి మంచినీటి పైప్ లైన్ పనులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ శంకుస్థాపన చేశారు. అనంతరం నరేంద్ర నగర్‌లో స్థానిక బస్తీ ప్రజలకు అవస రమైన స్థలం ఉన్నప్పటికీ గత ఎమ్మెల్యే పట్టించుకోలేదని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకొచ్చారు. స్థానిక బస్తీ ప్రజల అవసరాల మేరకు మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ షెడ్ నిర్మాణం పూర్తి చేసి ఈరోజు బస్తి ప్రజలకు అంకితం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, ప్రధాన కార్య దర్శి జాఫర్, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

1

హైదరాబాద్

బుధవారం | అక్టోబర్ 04, 2023 | www.navatelangana.com

ఉద్యమకారులను ఆదుకోవాలి : రూబీ స్టీవెన్ సన్

నవతెలంగాణ-అంబర్‌పేట



తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లు నెరవేర్చాలని మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి నేతలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని కోరుతూ తెలంగాణ ఉ్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు జి.రూబీస్టీవెన్‌సన్ ఉపాధ్యక్షుడు శశిధర్ శిల్పి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మంగళవారం బంజారాహిల్స్‌లోని ఆమె నివాసంలో వారు కవితను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమంలో పాల్గొని సర్వం కోల్పోయిన ఉద్యమకారులను కాపాడుకోవాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులను సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు దీనిపై ఎమ్మెల్సీ కవిత సానుకూలంగా స్పందించినట్లు రూబీ స్టీవెన్సన్ తెలిపారు.

1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలి

- టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కోదండరాం, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్



1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు అందరిని తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలని తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోదండరాం, బహుజన సమాజ్వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు 1969 తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ప్రొఫెసర్ కోదండరాం, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ మల్లు రవి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల మల్లేష్, సిపిఎం సూర్యాపేట కమిటీ నాయకులు బొమ్మిడి లక్ష్మయ్య, 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రహరి రామ రాజు హాజరై మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాలన్నిటిలోకెల్లా 1969 తెలంగాణ ఉద్యమ మే కీలకమన్నారు ఆనాటి ఉద్యమ స్ఫూర్తితోనే మలిదశ ఉద్యమం జరిగిందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. ఆనాటి ఉద్యమంలో పోలీసు తూటాలకు 369 మంది ఉద్యమకారులు బలైనారని ఆవేదన వ్యక్తం చేశారు. 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్య మంలో అమరులైన కుటుంబాలకు 25 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి కుటుంబంలో అర్హులైన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మహా ధర్నాలో రాష్ట్ర ఉద్యమకారుల సంఘం ఉపాధ్యక్షులు వనం చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి మారం సంతోష్ రెడ్డి, కోశాధికారి ఏళ్ల చంద్ర రెడ్డి సలహాదారులు జడల అమరేందర్ గౌడ్ ,శివాజీ రెడ్డి, కంది సూర్యనారాయణ, కొత్తూరు వెంకటేశ్వర్లు, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమ్మెను పట్టించుకోకపోవడం దారుణం

- సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం వెంకటేష్
- మధ్యంతర భృతిలో ఆశాల పేరు లేకపోవడంపై నల్ల జెండాలతో నిరసన
- గోల్కొండ చౌరస్తా నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ

నవతెలంగాణ - ముషీరాబాద్



ఆశా వర్కర్ లు నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అని సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం వెంకటేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మధ్యంతర భతి (ఐఆర్)లో ఆశాల పేరు చేర్చకపోవడానికి నిరసనగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నల్ల జెండాలతో ముషీరాబాద్ గోల్కొండ చౌరస్తా నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 9 రోజులుగా ఆశా వర్కరు నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 5 శాతం మధ్యంతర భతి (ఐఆర్) ప్రకటించి ఉద్యోగుల ఆశలపై నీళ్ల చల్లిందన్నారు. అలాగే ప్రకటించిన మధ్యంతర భతిలో ఆశాల పేరు లేకపోవడం వారిని దగా చేయడమే అన్నారు. మంత్రులను, అధికారులను అనేక సందర్భాల్లో కలిసినప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు పెరిగినప్పుడు ఆశాలకు కూడా పెంచుతామని అన్నారని, మరి మధ్య ంతర భతి ప్రకటనలో ఆశాల పేరు ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. మధ్యంతర భతి, పీఆర్సీతో సంబంధం లేకుండా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశాలకు రూ 18,000 ఫిక్స్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశాల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి వారు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ర్యాలీకి వస్తున్న 40 మంది ఆశాలను సికింద్రాబాద్ రేతి ఫైల్ బస్ స్టేషన్ వద్ద అరెస్టు చేసి బొల్లారం పోలీస్ స్టేషన్‌లో ఉంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని ఉద్యమాలను అణిచివేయాలని చూస్తే ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని హుస్సేన్ సాగర్‌లో ముంచుతారని హెచ్చరించారు. ఇకనైనా ప్రభుత్వం తన పట్టువీడి యూనియన్‌తో చర్చలు జరిపి ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నగర సహాయ కార్యదర్శులు డీఎల్ మోహన్, జీ రాములు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు టి.యాదమ్మ, ఎం.అనిత. కోశాధికారి ఎం.రాణి, నాయకులు బాలమని, మంజుల,పద్మ, రాధిక, అనురాధ, విజయలక్ష్మి, సాధన తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ముఠా గోపాలకు వినతిపత్రం

ర్యాలీ అనంతరం ఎం వెంకటేష్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

జూనియర్ అసిస్టెంట్ హోదా కల్పించాలి



- ఎమ్మెల్సీ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డికి వినతి
- తెలంగాణ ఈ-పంచాయతీ టెక్నికల్ వింగ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

పంచాయతీరాజ్ శాఖ టెక్నికల్ విభాగంలో 13 ఏళ్లుగా కంప్యూటర్ ఆపరేటర్లుగా పని చేస్తున్న 1,619 మందికి జూనియర్ అసిస్టెంట్ హోదా, ఉద్యోగ భద్రత కల్పిం చాలని తెలంగాణ ఈ-పంచాయతీ టెక్నికల్ వింగ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.ఈ మేరకు మంగళవారం వింగ్ రాష్ట్ర అధ్యక్షులు అంబాల నరహరి, ప్రధాన కార్యదర్శి గడ్డం శేషాద్రి, సలహాదారులు బండి స్వామి, మదికొండ రాజ్ కుమార్,యూనియన్ నాయకులు కుమారస్వామి, ప్రవీణ్, నరేందర్ కలిసి ఎమ్మెల్సీ, రైతు సమన్వయ సమితి అధ్య క్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజే శారు. వింగ్ రాష్ట్ర అధ్యక్షులు నరహరి మాట్లాడుతూ పంచాయత్ రాజ్ శాఖ టెక్నికల్ విభాగంలో 32 మంది జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు, 1,619 మంది ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుగా పని చేస్తున్నారని వారందరికీ పే-స్కేల్ ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రెటరీ సాధ్య మైనంత వరకు తమకు పే-స్కేల్ అమలు సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, సందీప్ కుమార్ సుల్తానియాకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

మరాఠీయులను సీఎం కేసీఆర్ గుర్తించాలి

- గోషామహల్ టికెట్ కేటాయించండి
- బీఆర్ఎస్ నాయకుడు దిలీప్ ఘనాటే

నవతెలంగాణ-అంబర్‌పేట

మరాఠీయులను సీఎం కేసీఆర్ గుర్తించాలని వచ్చే ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గ టికెట్ను మరాఠీయుడైన తనకు కేటాయిస్తే విజయం సాధించి తీరుతానని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మారార బావుసార్ క్షత్రియ సమాజ్ రాష్ట్ర నాయకుడు దిలిప్ ఘనాటే ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం బర్కత్పురలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రం లోని 33 జిల్లాలలో 30లక్షల మంది మరాఠీ యులు నివసిస్తున్నారని, గోషామహల్ నియోజకవర్గంలో 30వేల మంది మారాఠీయులు నివాసం ఉంటున్నారని ఆయన తెలిపారు. గోషామహల్ నియోజకవర్గంలో రెండు దశాబ్దాలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంలో తన వంతు కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు. తనకు టికెట్ కేటాయిస్తే మరాఠీయులు ఒకేతాటిపై నిలిచి తనను గెలిపించుకుంటారని ఆయన తెలిపారు.

రిపోర్టర్ దత్తాత్రేయ కుటుంబానికి అండగా ఉంటాం

- జర్నలిస్ట్ దత్తాత్రేయ మృతదేహాన్ని సందర్శించిన సీపీఐ, ఏఐటీయూసీ, ఐజేయూ, టీయూడబ్ల్యూజే నేతలు

నవతెలంగాణ-హిమాయత్ నగర్



హైదరాబాద్ లోని హిమాయత్ నగర్ కేంద్రంగా గత 30 ఏళ్లుగా రిపోర్టర్‌గా పని చేస్తున్న దత్తాత్రేయ మంగళవారం ఉదయం హఠాత్తుగా గుండె పోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి.నరసింహ, వి.ఎస్.బోస్, రాష్ట్ర నాయకులు బి.వెంకటేశం, ఎస్.ఛాయాదేవి, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల రాజ్, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి, తెలం గాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడ బ్ల్యూ జే) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విరాహత్ అలీ హిమాయత్ నగర్ లో దత్తాత్రేయ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక కష్టాల మధ్య దుర్భర జీవితాన్ని గడుపుతున్న దత్తాత్రేయ కుటుంబానికి తాము అండగా ఉంటామని, ప్రభుత్వ పరంగా తగుసహాయం కోసంకృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- కేర్ మోడల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఆవుల పద్మ

నవతెలంగాణ-హిమాయత్ నగర్



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కేర్ మోడల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఆవుల పద్మ అన్నారు.తమ స్కూల్ లో బాలికలకు ఆత్మరక్షణ కోసం ప్రత్యేక కరాటే క్లాసులు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు చదువుతో పాటే క్రీడల్లో రాణించిన ప్పుడే మానసిక ఉల్లాసం కలుగుతుం దని ఆమె పేర్కొన్నారు.ముంబైలో జరిగిన కరాటే ఛాంపి యన్ షిప్ పోటీల్లో మెడల్స్ గెలిచిన విద్యార్థులను ఆమె ఈ సందర్భంగా అభినందించారు. ఎంతో కాలంగా శిక్షణ పొంది నైపుణ్యం ఉన్న విదేశీలపై కేర్ మోడల్ హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు.కేర్ మోడల్ హైస్కూల్ లో క రాటే మాస్టర్ కళ్యాణ్ గౌడ్‌తో శిక్షణ పొంది అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని, ఆరు గోల్డ్ మెడల్స్, రెండు సిల్వర్ మెడల్స్, మూడు కాంస్యం మెడల్స్ ను సాధించారు.శ్రేయ, విధుల, సోమన్స్, సన, విగ్నేశ్వరి, అభినవ్, అఖిల్, మనో జ్, యశస్విని,వందనలుమెడల్స్ సాధించిన వారిలో ఉన్నారు.

శ్రీరామ్‌నగర్‌లో వాటర్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని రహమత్ నగర్‌ని శ్రీరామ్‌నగర్‌లో 2లైన్‌లలో వాటర్ పైప్ లైన్ పనులకు శాసనసభ్యులు మాగంటి గోపినాథ్‌శంకుస్థాపన చేశారు. సుమారుగా రూ.13.25 లక్షల వ్యయంతో ఈ పనులను ప్రారంభించనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలి పారు. అనంతరం శ్రీరామ్ నగర్ బస్తీ వాసులు ఎమ్మెల్యేను అభినందించారు .ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ సిఎన్ రెడ్డి, డివిజన్ నాయకులు నజీర్,మన్సూర్, ఫయాజ్, సింగరి శ్రీనివాస్, ధనుజ, రవిశంకర్,విజయ్ గౌడ్, బల్వంత్ సింగ్, ఫ్రాంక్లిన్, బషీర్, జబ్బార్,హైమత్, షరీఫ్, సమీనా, జగన్ తధితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గూటికి కాచిగుడ బీజేపీ మహిళా మోర్చా ప్రెసిడెంట్ ప్రతిభ

నవతెలంగాణ-అంబర్‌పేట



అభివృద్ధి సంక్షేమ పథకాలు చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అంబంపేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారంగోల్నాక క్యాంపు కార్యాలయంలో అంబర్‌పేట ఎమ్మె ల్యే కాలేరు వెంకటేశ్ సమక్షంలో కాచిగుడ బీజేపీ మహిళా మోర్చా ప్రెసిడెంట్ ఎం.ప్రతిభ, తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారందరికీ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజలకు జరు గుతున్న సంక్షేమం అభివృద్ధి, ప్రజా సేవకు ఆకర్షితులమై బీఆర్ఎస్‌లో చేరుతు న్నట్లు ఎం. ప్రతిభ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎర్ర భీష్మ దేవ్, నాయకులు నర్సింగ్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్య పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట



శాశ్వత డ్రయినేజీ సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని అంబంపేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మం గళవారం బాగ్ అంబర్‌పేట డివిజన్ బతుకమ్మ కుంటలో రూ.10 లక్షల వ్యయం నిధులతో నూతనంగా డ్రయినేజీ పైప్ లైన్ పనులకు కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలు గున్నర సంవత్సరాల నుంచి డ్రైనేజీ సమస్య పరిష్కారానికి వందల కోట్ల నిధులు విడుదల చేస్తూ శాశ్వత సమస్య పరిష్కారానికి కృషి చేశానని తెలిపారు. త్వరలోనే ఇక్కడ మరిన్ని అభివృద్ధి పనులు చేపట్ట నున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్ మోహన్, నాయకులు సాయిరాం, గోవిందా అర్జున్, మిరియాల శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్, నవీన్ యాదవ్, రమేష్ నాయక్, నాయకులు పాల్గొన్నారు.

నేడు నాంపల్లి ఏరియా ఆస్పత్రిలో సదరం క్యాంప్

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



దివ్యాంగుల కోసం నాంపల్లి ఏరియా ఆస్పత్రిలో సదరం క్యాంప్ నిర్వ హిస్తున్నామని తెలంగాణ వైద్య విధాన పరిషత్ డీసీహెచ్ఎస్ డాక్టర్ సునీత అన్నారు. మంగళవారం నాంపల్లి ఏరియా ఆస్పత్రిని ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీత తో కలిసి ఆమె సదరం క్యాంపు పై చర్చించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాంపల్లి ఏరియా ఆస్పత్రిలో దివ్యాంగుల కోసం సదరం క్యాంప్ నిర్వహించడానికి ఏర్పా ట్లు చేస్తున్నామన్నారు. బుధవారం నాంపల్లి ఏరియా ఆస్పత్రిలో సదరం క్యాంప్ ఉంటుందని చెప్పారు.ఈ క్యాంపు వచ్చే దివ్యాంగులు మీ సేవా కేంద్రంలో తమ పేర్లను చేసుకోని స్లాట్ బుక్ చేసుకున్న వారు ఆస్పత్రికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ సునీత. ఆర్ ఎం ఓ డాక్టర్ రామ. స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ రక్షణకు కరాటే శిక్షణ ఎంతో ఉపయోగకరం : ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ - ముషీరాబాద్



తనను తాను రక్షించుకోవడానికి అదే సమయంలో ఇతరులను రక్షించడానికి ఉప యోగపడే కరాటే కుంగ్ ఫు, మార్షల్ ఆర్ట్ వంటి విద్యలను ప్రతి విద్యార్థి యువత నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నా రు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఈ మేరకు మంగళవారం నియోజకవర్గంలోని ఇంద్ర పార్క్ లో కరాటే శిక్షణ కేంద్రంలో 30 లక్షల రూపా యలతో షెడ్, బెంచీలు విద్యార్థులకు ప్రత్యేక వసతులపై నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆత్మ రక్షణ విద్యలో కరాటే, మార్షల్ ఆర్ట్స్ తప్పనిసరి అన్నారు. ముఖ్యంగా విద్యార్థినిలు,మహిళలు వర్కింగ్ ఉమెన్స్ కరాటే కుంగ్ ఫుల్లో తప్పనిసరి శిక్షణ తీసుకోవడం ఎంతో అవసరం ఉందన్నారు. ఇంద్ర పార్క్ లో ఆత్మ సంరక్షణ విద్యలో కోచ్ షఫీ ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జయసింహ, లక్ష్మీ గణపతి దేవాలయ చైర్మెన్ ముచ్చకుర్తి ప్రభాకర్, తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాకర్ హుస్సేన్ సేవలు మరువలేనివి

- టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్

నవతెలంగాణ - ముషీరాబాద్



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సయ్యద్ బాకర్ హుస్సేన్ సేవలు మరువలేనివని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ అన్నారు. దివంగత సయ్యద్ బాకర్ హుస్సేన్ స్మారకార్థం ది జెనరస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాంనగర్ డివిజన్ రిసాలా ఖుర్షీద్ జాహి మసీద్ ఏ ఖుబా వద్ద రక్తదాన శిబిరంతో పాటు ఉచిత నేత్ర పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. రాంనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ జుహైర్ హుస్సేన్ ఆధ్వ ర్యంలో జరిగిన నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి బాకర్ హుస్సేన్ చేసిన సేవలు ఎప్పటికి గుర్తిండిపోతాయన్నారు. ఆయన లేని లోటు పార్టీకి చాలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చిక్కడపల్లి ఏసిపి యాదగిరి, ముషీరాబాద్ సిఐ జహంగీర్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ఆర్.కల్పనా యాదవ్, వాజిద్ హుస్సేన్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజి యాదవ్, సయ్యద్ యామీన్ హుస్సేన్, సయ్యద్ ఇఫ్తామ్ హుస్సేన్, ఎంకె. జాహెద్ హుస్సేన్, ఎండి.అబ్దుల్ సమి, పాల్గొన్నారు.

కేటాయించిన స్థలాన్ని తక్షణమే ఇవ్వాలి



- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు షా హలం

నవతెలంగాణ-ముషీరాబాద్

జూబ్లీహిల్స్, ఫిలిమ్‌నగర్‌లో వీకర్ సెక్షన్ కింద కేటాయించిన 5 ఎకరాల స్థలాన్ని గృహ నిర్మాణ కోసం తమకు ఇవ్వాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు షాహలం డిమాండ్ చేశారు. అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వ హించారు. ఈ ధర్నాలో అసోసియేషన్ అధ్య క్షులు షాహలం, సత్తార్ గుల్సే హాజరై మాట్లాడుతూ. జూబ్లీహిల్స్ ఫిలింనగర్‌లో వీకర్‌సెక్షన్ కింద కేటాయించిన గృహ నిర్మాణం కోసం తమకు అందజేసిన న్యాయం చేయాలన్నారు. తక్షణమే ప్రభుత్వం ఆ స్థలాన్ని కడుపేద ప్రజలైన తమకు కేటాయించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని తిరిగి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తమకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని వివరించారు.ఈ కార్యక్ర మంలో పి.రత్నకుమారి, మహమ్మద్ ఖరీద్,రాజ్ కుమార్,లక్ష్మీ శైలజ, సుధీర్ పాల్గొన్నారు.

ప్రతీ పేదవాడిని ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయం

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-ముషీరాబాద్



ప్రతి పేద వాడిని పేదింటి ఆడపిల్లల కళ్యాణ భరోసా ప్రభుత్వ ధ్యేయమని ముషీరాబాద్ ఎమ్మె ల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలోని దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు హిమాయత్ నగర్ మండల కార్యాలయంలో కవాడిగూడ కార్పొరేటర్ రచన శ్రీ తో కలిసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పేదింటి ఆడపిల్ల చిరునవ్వే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో ఏ ఆడపిల్ల కళ్యాణం ఆగకూడదు అనే మహోన్నతమైన ధ్యయంతో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహా, డివిజన్ల అధ్యక్షులు రాకేష్ కుమార్ ,మోజెస్, ముచ్చకృతి ప్రభాకర్, శంకర్ ముదిరాజ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కుల జన గణన చేపట్టాలి



- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ

నవతెలంగాణ - ముషీరాబాద్

బీహార్‌లో కుల, జనగణన విడుదల నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం కూడా తక్షణమే కులగణన చేపట్టాలి అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యానగర్ బీసీ భవన్ లో బీసీ నాయకులు సమావేశానికి హాజరై ఎర్ర సత్యనారా యణ మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం బీసీ కులగరణ అంశాన్ని దాటవేసిన నేపథ్యంలో బీహార్ ప్రభుత్వం కులగన చేపట్టి బీసీ జనాభా 63శాతం ఉందని తేల్చిందన్నారు. ఇదే ప్రామాణికన తీసు కుంటే రాష్ట్రంలో బీసీ జనాభా 50 శాతం అంతకుమించి ఉంటుందని కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే లెక్కలను బహిర్గతం చేయడం లేదన్నారు. తమ రెడ్డి రాములు నాలుగు శాతం లోబడి ఉన్నారని విషయం తెలిస్తే వచ్చే బీసీ రాజ్యాధికార ఉద్యమం తీవ్రతరం అవుతుందని భయంతో కులగనన అంశాన్ని తొక్కి పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడంగల్, నల్గొండ, హుజూర్నగర్ గెలవాలంటే బీసీల ప్రాతినిధ్యం పెరగాల్సిందే అని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గౌరిగి మల్లేష్ యాదవ్, పి సుధాకర్ ముదిరాజ్, అడ్వకేట్ శ్రీనివాస్ యాదవ్, శేఖర్, మరళీధర్ దేశ పాండి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

5 శాతం మధ్యంతర భృతి తగదు

నవతెలంగాణ-అంబర్‌పేట



ప్రభుత్వ ఉద్యో గులు, ఉపాధ్యాయులకు ఐదుశాతం మధ్యం తర భృతి(ఐఆర్)ని ప్రకటిం చడం అన్యాయ మని టీపీసీసీ ఓబీసీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ కట్టెల సుభాష్ పేర్కొన్నారు. 30 శాతం ఐఆర్‌ని ఇవ్వాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 60 శాతం పీఆర్సీ,30 శాతం ఐఆర్ ఇచ్చేందుకు కృషి చేస్తుందని తెలిపారు. సర్కారు నిర్ణయంపై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు స్పం దించాలని కోరారు. ప్రభుత్వం సైతం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించి 30 శాతం ఐఆర్‌ను ప్రకటించ కుంటే ఆందోళనలు చేపడతామన్నారు.

ఇండ్ల కోసం లబ్దిదారుల ధర్నా

మద్దతిచ్చిన కార్పొరేటర్ దీపిక



నవతెలంగాణ-కంటోన్మెంట్

మారేడపల్లి డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే ఇండ్లను కేటాయించాలనరి మోండా డివిజన్ కార్పొరేటర్ దీపిక ఆధ్వర్యంలో లబ్ధిదారులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దీపిక మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే లబ్ధిదారులకు మారేడపల్లిలో లబ్దిదారులకు ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆమె సికింద్రాబాద్ ఆర్డీవో రవికుమార్ మారేడపల్లి తహసీల్దార్‌ను కలిసి విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఇంత వరకు ఇండ్లు కేటాయించకపో వడంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన నిరసన వ్యక్తం చేశారు

ప్రొ.అర్జున్‌రావుకు సత్కారం



నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఆర్ట్స్ కళాశాల సోషల్ సైన్సు డీన్‌గా ఇటీవలే నియమి తులైన ఓయూ చరిత్ర శాఖ సీనియర్ అధ్యాపకులు ప్రొ.అర్జున్ రావుకు మంగళవారం చరిత్రశాఖ హెడ్ ప్రొ.బి.లావణ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విభాగం ప్రొపెసర్ ఇందిర,డా.పి.రమేష్, అరుణ, జి.అంజయ్య పాల్గొన్నారు. అనంత రం విద్యార్థులు వేరు వేరుగా ఘనంగా సన్మానించారు. అయినకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యార్థులకు స్మిత దాతృత్వం



నవతెలంగాణ-బంజారాహిల్స్

సినీ గాయకురాలు స్మిత తాను ఫౌండర్‌గా వ్యవహరిస్తున్న అలయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకు ంటున్న విద్యార్థులకు ట్యాబ్స్, ల్యాప్‌టాప్‌లను ఉచితంగా అందజేశారు. మంగళవారం మాదాపూర్‌లోని ఎన్‌కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన ఈ ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన సినీ హీరోలు నాని, అడవిశేష్‌లు తెలంగాణ వ్యాప్తంగా 15 జిల్లాల నుంచి పాల్గొన్న 400 మంది విద్యార్థులకు ట్యాబ్స్ అందించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మిత తాను మంచి పనుల ంచేయడంతో పాటు తన చుట్టూ ఉన్న వారితో కూడా మంచి పనులు చేయిస్తుందని తమకు ఇది ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం స్మిత మాట్లాడుతూ 2014లో తాము ఈ సంస్థను స్థాపించామని అప్పటి నుంచి ఇప్పటి వరకు నిర్విరామంగా రకరకాల మార్గాల్లో విద్యార్థులకు, స్పెషల్ చిల్డ్రన్స్‌కు ఎన్నో సేవలు చేస్తున్నామని విద్యార్థులకు అందించిన ట్యాబ్‌లలో వారికి అవసరమైన 20 సబ్జెక్టులు విద్యార్థులు కష్టపడి చదవాలని వారికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తాము అందిస్తామని ఆమె తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు వారి తల్లి దండ్రులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

● కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

గోల్కొండ ప్రాంతీయ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సదరం క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి అన్నారు. మంగళవారం గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సదరం క్యాంపును ఆయన ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం ఇక్కడ క్యాంపు నిర్వహించనున్నారని, అంగవైకల్యం ఉన్నవారిని పరీక్షించి 40శాతం కంటే ఎక్కువ ఉన్నవారికి సదరం సర్టిఫికెట్లను జారీ చేయనున్నారని తెలిపారు. ఈ ప్రాంత వాసులు ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులకు వెళ్లనవసరం లేకుండా ఇక్కడే పరీక్షలు నిర్వహించి త్వరగా సర్టిఫికెట్లు జారీ చేయనున్నారని, తద్వారా వికలాంగుల పింఛన్లు ఇవ్వడానికి ఎక్కువ సమయం పట్టదని కలెక్టర్ తెలిపారు. సదరం క్యాంపునకు వచ్చేవారు ముందుగా మీ-సేవ కేంద్రంలో నమోదు చేసుకొని, దాని ప్రకారం వచ్చి పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ క్యాంపు విజయవంతంగా నడవడానికి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని, ఈ క్యాంపు నిర్వహిస్తున్న అధికారులందరినీ కలెక్టర్ అభినందించారు. ఆస్పత్రిలో కల్పిస్తున్న సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ సునీత, ఆస్పత్రి సూపరిటెండెంట్ డాక్టర్ మజారుల్లా, ఆర్ఎంవో శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరిటెండెంట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

8న తెలంగాణ ముదిరాజ్ మన మహాసభ



నవతెలంగాణ-బంజారాహిల్స్

హలో ముదిరాజ్ చలో హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ పిలుస్తే కాదు తెలిస్తే రావాలనీ తెలంగాణ ముదిరాజ్ మన మహా సభ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన ముదిరాజ్‌ల ఆత్మ గౌరవ వాల్ పోస్టర్‌ను సంఘ నాయకులతో కలిసి విడుదల చేశారు. జనాభా దామాషా ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వాలని అలాగే తమ ఆత్మ గౌరవన్ని భంగం కలిగించే ప్రయత్నం చేసే పార్టీలకూ ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెబుతరాని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ముదిరాజ్ కులస్తులకు ఒక్క సీటు కేటంచకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులు సుమారు 50 లక్షలు ఉన్నారని, చదువుతో పాటు వివిధ రంగాల్లో వెనకబడ్డారని మేమెంతో మకంతా వాట కోసం జరిగే ఆత్మ గౌరవ సభాకు కదిలి రావాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు సాంబయ్య, వెంకట్, నగేష్, ప్రధాన కార్యదర్శులు సంతోష్,శివన్న,కర్ణకార్,అధికార ప్రతినిధి ఆంజనేయులు,విద్యార్థి నాయకులు సపంత్, యువజన విభాగం రాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ



నవతెలంగాణ-బేగంపేట్

మహిళలు అన్నీ రంగాలలో రాణించాలి అని డాక్టర్ రవీందర్ గౌడ్ అన్నారు. మంగళవారం బేగంపేట డివిజన్ పరిధిలోని పాటిగడ్డ లో కొద్దీ రోజుల్లో రాబోతున్న బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోబతుకమ్మ పండుగను మహిళలు పెద్ద ఎత్తున జరుపుకుంటారని తనవంతు సహకారంగా 300 మందికి చీరలను పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు రమేష్ కమల్ రాజ్ మణి మాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికి 'డబుల్' ఇండ్లు

● ఎమ్మెల్యే దానం నాగేందర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూములు వస్తాయని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. నియోజకవర్గ పరిధిలో సుమారు రెండు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు దానం మంగళవారం శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. పలు ప్రాంతాలలో డ్రైనేజీ సమస్యను శాశ్వత పరిష్కారం కోసం ఈ పనులను శంకుస్థాపన చేసినట్లు ఎమ్మెల్యే దానం తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు డబల్ బెడ్రూంలో గురించి ఎమ్మెల్యేను ప్రశ్నించగా ప్రతిపక్ష పార్టీల మత్తులో పడొద్దని దేశంలో ఎక్కడా లేనివిధంగా డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో నిర్మించి ఇస్తున్న ఒకే ఒక ప్రభుత్వం తెలంగాణ అని అన్నారు. శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు పాల్గొనక పోవడం చర్చనీయాంశమయ్యింది. ఇంద్రనగర్‌లో జరిగిన కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ పాల్గొన్నప్పటికీ ఇద్దరి మధ్య దూరం స్పష్టంగా కనిపించింది. ఈ సందర్భంగా వెల్దండ మాట్లాడుతూ పనులు ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారో అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజల ముందే ప్రశ్నించారు.పనులు ఎక్కువ కాలం కొనసాగుతున్నడంతో ప్రజలు ఇబ్బందులు పడుతూ ప్రజాప్రతినిధులను నిలదీస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూమ్ల ఇళ్ల కేటాయింపులో అత్యంత బీదలను గుర్తించి ఇస్తే మరింత బాగుంటుందని కార్పొరేటర్ అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించండి



● బీఆర్ఎస్ కంటోన్మెంట్ అభ్యర్థి లాస్య నందిత

నవతెలంగాణ-కంటోన్మెంట్

సంక్షేమ పథకాలతో అందరికీ అందిస్తున్న బీఆర్ఎస్‌ను మరోసారి అధికారంలో తీసుకురావాలని సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత కోరారు. మంగళవారం నాలుగో వార్డు పరిధిలోని రాంనగర్ ముదిరాజ్, యాదవ్ బస్తీలలో ఆమె ఇంటింటి పాదయాత్ర నిర్వహించి పలువురు స్థానికులను కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను స్థానికులకు ఆమె వివరించారు. ప్రతి ఇంటికీ ఏదో ఒక రూపంలో లబ్ధి చేకూరుస్తూ.. పకడ్బందీగా పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్ దేనని లాస్యనందిత ఈ సందర్భంగా తెలిపారు. సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని..తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ పాదయాత్రలో బోర్డు మాజీ సభ్యురాలు నళిని కిరణ్, సీనియర్ నాయకులు టీఎన్ శ్రీనివాస్, శ్రీకాంత్, వినోద్, సదానంద్ గౌడ్, గజ్జెల గోపాల్, మహేశ్, సందీప్, భాస్కర్ ముదిరాజ్, గంగారామ్, కిరణ్, విజయ్, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెస్ రెన్యూవల్ చేయాలని వినతి



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో మెస్ రెన్యువల్ చేయాలని బుధవారం డీన్ ప్రొఫెసర్ రాజేందర్ నాయక్‌కు విద్యార్థులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌పీ జాక్ స్టేట్ చైర్మన్ చంద్రశేఖర్, ప్రెసిడెంట్ వలిగొండ నరసింహ ఓయూ ప్రెసిడెంట్ మధుమతి వివిధ డిపార్టుమెంట్ల విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు వికాస్, ప్రకాష్, సంతోష్, వెంకటేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం

● ఐక్య దళిత సంఘాలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రపంచంలోనే దళిత బహజనులనూ కేవలం ఓటు బ్యాంకు లాగానే వాడుకున్నారని దేశంలో పాలించిన కాంగ్రెస్, బీజేపీలను ఉద్దేశించి ఐక్య దళిత సంఘాలు ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ మేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ దళిత బంధు వెలుగు వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పులిజల గెల్వన్న సంఘ సభ్యులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దళితబంధు, డబుల్ బెడ్ రూమ్ అనే రెండు పథకాలు రెండు కళ్ళ లాంటివాని ఎవరు అడగకుండా అన్నం కూడా పెట్టని నేటి రోజుల్లో అడగకుండానే దళితులకు అన్ని తానై దళితుల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు ఒక్క రూపాయి లంచం ఇవ్వకుండా నేరుగా లబ్ధిదారుని ఖాతాలో జమ చేస్తున్న నాయకుడు దేశంలో ఏకైక సీఎం కేసీఆర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, మాదిగ రాజ్యా పోరాట సమితి రమేష్, శారద, ఇటుక రాజన్న, సలహాదారు నేతకాని జాతీయ కన్వీనర్,ఆ మహర్ సంక్షేమ దిలీప్, విజయ్,కనక రాజు, ఓయు విద్యార్థి సంఘల నాయకులు, దళిత బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారుల ఆగడాలను అరికట్టండి

● ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బాధితుల విజ్ఞప్తి



నవతెలంగాణ-బంజారాహిల్స్

కబ్జాదారుల ఆగడాలను అరికట్టి తమకు న్యాయం చేయాలని దుండిగలకు చెందిన ఓ కుటుంబం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మొరపెట్టుకుంది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు అశోక్, ఆయన కుటుంబ సభ్యులు తమ గోడును మీడియా ముందు ప్రస్తావించారు. దుండిగల్ మండలంలోని సర్వేనెంబర్ 366, 367 లలో మూడు ఎకరాల భూమి ఉందని, సుమారు 50 ఏండ్ల నుంచి తమ ఆధీనంలో ఉన్న భూమిని కొంతమంది కబ్జా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు భూమిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న తమకు జీవన ఆధారం లేకుండా చేశారని కన్నీరుమున్నీ రయ్యారు. సాదా బైనమాల ద్వారా తమకు చెందిన భూమిపై ఉన్నత న్యాయస్థానంలో విచారణ కొనసాగుతుండగానే ఇటీవల అక్రమంగా తమ భూమిలోకి దుండగులు ప్రవేశించారని, తమకు రక్షణ కల్పించాలని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి చేరుకున్న దుండిగల్ పోలీసులు తమనే ఆధీనంలోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్లినట్లు, ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలీస్ స్టేషన్‌లో ఉంచారని, కబ్జాదారులు ఇదే తమ స్థలం చుట్టూ కంచె ఏర్పాటు చేసుకున్నారని వాపోయారు. రక్షణ కల్పించాల్సిన పోలీ సులు ప్రజా ప్రతినిధులే తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆవేదన చెందారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జోక్యం చేసుకొని తమ కుటుంబానికి న్యాయం చేయాలని నీలమ్మ, రణత్ల తదితరులు వేడుకున్నారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం శ్రీనగర్, వెంకటేశ్వర కాలనీలో రత్నదీప్ లైన్‌లో సోమవారం సుమారుగా రూ.కోటి 44 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభోత్సవం చేసినట్లు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తెలిపారు. అదేవిధంగా రూ.25 లక్షల 50 వేలతో మురుగు నీటి పైపులైన్ పనులు, రూ.ఏడు లక్షల 25 వేలతో ఈ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాగంటి గోపినాథ్ మాట్లాడుతూ పనులు త్వరగా పూర్తి చేయాలని, నాణ్యత లోపించకూడదని అధికారులను, కాంట్రాక్టర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అప్పుఖాన్, తనుఖాన్, ప్రధాన కార్యదర్శి మధుయాదవ్, సోనీ, మారుతీ, చిన్న బాబు, ఫయాజ్, బెనర్జీ, జే.సింగ్ ,రవి, కమల్ ,సాట్నా ,పాపన్న ,బిక్షపతి, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

● నిరంతర అభివృద్ధికి పెద్దపీట : పద్మారావు



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గంలోని తార్నాక డివిజన్‌లో సుమారుగా రూ.27 కోట్ల ఖర్చుతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను మంగళవారం డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి, కార్పొరేటర్లు సునిత, సామల హేమ, కంది శైలజ, అధికారులు, నేతలతో డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ కలిసి ప్రారంభించారు. బీ ఆర్ ఎస్ యువ నేతలు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా సదుపాయాలను కల్పించడంతో పాటు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని వివిధ కీలక ప్రాజెక్టులను సికింద్రాబాద్ నియోజకవర్గంలో చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రూ.13.05 కోట్ల ఖర్చుతో లాలాపేట లో నిర్మిస్తున్న కొత్త ప్రభుత్వ ఆసుపత్రి భవనం నిర్మాణం పనులకు, రూ.6.99 కోట్లు, కల్యాణ మండపం నిర్మాణం పనులకు, రూ.6 కోట్లు, అంతర్జాతీయ స్థాయి స్విమ్మింగ్ పూల్ నిర్మాణం పనులను డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ప్రారంభించారు. నాగార్జుననగర్ లో కొత్త బస్తీ దావాఖానాను, రూ.25 లక్షలతో పార్కులో అభివృద్ధి పనులను, రూ.50 లక్షలతో సివరేజి, మంచి నీటి పైప్ లైన్లు, రూ.22 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులను ప్రారంభించారు.

సిల్ట్ వాహనాల ప్రారంభం : సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన 7 సివరేజ్ డీ సిల్టింగ్ కొత్త వాహనాలను డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు సామల హేమ, రాసురి సునీత, కంది శైలజ లతో కలిసి డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ప్రారంభించారు. దళిత బంధు పథకంలో భాగంగా ఈ వాహనాలను అందజేసినట్లు తెలిపారు.

దళితులు అభివృద్ధి సాధించాలనేదే ముఖ్యమంత్రి లక్ష్యం



● మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట

దళితులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలనేదే ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు లక్ష్యమని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద బన్సీలాల్‌పేటకు చెందిన లబ్దిదారులకు దళితబంధు సిల్ట్ కార్టింగ్ వాహనాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం అర్హులైన ఒక్కో దళిత కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందని చెప్పారు. ఆర్థిక సహాయం అందజేయడమే కాకుండా వాటిని సద్వినియోగం చేసుకొనే అవకాశాలను కూడా ప్రభుత్వమే కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మారావు నగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి గుర్రం పవన్ కుమార్‌గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షులు వెంకటేష్ రాజు, నాయకులు గజ్జెల శ్రీనివాస్, శివ కుమార్, సురేష్, వినోద్, మహేష్ పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాల జోనల్ స్థాయి క్రీడలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

గిరిజన సంక్షేమ ఆశ్రమ హాస్టల్ పాఠశాల విద్యార్థుల డివిజనల్ స్థాయి క్రీడా పోటీలు మంగళవారం కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, స్పోర్ట్స్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ జంపన ప్రతాప్ ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ సంధ్య రాణి ముఖ్య అతిధిగా హాజరై సెలెక్షన్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు క్రీడాపోటీలకు బోయినపల్లి ప్లేగ్రౌండ్ పుట్టిన ఇల్లుగా పేరందుతుందని, క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ కృషి చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమములో జగదీష్, గిరిజన బాలుర వసతి గృహం వార్డెన్లు లల్లూ, జంపన రవి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు పోరాట గిరిజన శక్తి విజయం

● గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్



నవ తెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో ట్రైబల్ యూనివర్సిటీ తమ దశల వారి పోరాటల ద్వారానే సాధ్యమైంది అని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్ అన్నారు. మంగళవారం గిరిజన శక్తి విద్యార్థులను పలువురు ఆర్ట్స్ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఓయూ ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొ మంగు నాయక్, తూటా ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొ రాజు పాడియా, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొ బాలునాయక్ జెనెటిక్స్ ప్రొవిజయ్ నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సెంట్రల్ ట్రైబల్ యూనివ ర్సిటీ ఏర్పాటు కోసం గిరిజన శక్తి చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకొని రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్, వారి బృందాన్ని సత్కరించి ఆర్ట్స్ కళాశాల వద్ద సంబరాలు నిర్వహించారు. రాబోయే రోజుల్లో గిరిజన హక్కుల సాధన కోసం గిరిజన శక్తి మరింత ముందుకు వెళ్లి పోరాటం చేస్తుందని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ తెలిపారు. తూటా ఆర్గనై జింగ్ సెక్రెటరీ ప్రో.రాజు పాడియా మాట్లాడుతూ. గిరిజన శక్తి పోరాటం వలన ఇవాళ కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసిందని రాబోయే రోజుల్లో గిరిజన శక్తి మరింత పోరాడాలని తూటా యొక్క పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్, ఉపాధ్యక్షులు డాక్టర్ రాజారాం నాయక్, ప్రధాన కార్యదర్శి విజయ్ నాయక్, రాష్ట్ర కోఆర్డినేటర్ నందు నాయక్, కార్యదర్శి నరేష్ నాయక్, సంయుక్త కార్యదర్శి శివాజీ నాయక్, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బాసు నాయక్, సికింద్రాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు గణేష్ నాయక్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు నవీన్ నాయక్, జనగామ జిల్లా అధ్యక్షులు ప్రేమ్ సింగ్ నాయక్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ నాయక్, నాయకులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో చిరు వ్యాపారులకు, ఫుట్‌పాత్‌లపై వ్యాపారం చేసేవారికి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు జూటూరు కీర్తిరెడ్డి గొడుగులను పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలోని షేక్‌పేట, రేహమత్‌నగర్, బోరబండ, వెంగళరావునగర్, ఎర్రగడ్డ పలు డివిజన్ పరిధిలలో మంగళవారం గొడుగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇబ్బందులకు గురవుతున్న చిరు వ్యాపారులకు సహకారం అందించాలని ఉద్దేశంతో గొడుగుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలియజేశారు.సొంత నిధులతో, గత కొంతకాలంగా గొడుగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇందిరా, శ్రీధర్ రెడ్డి, నవీన్ కుమార్, మల్లి గౌడ్, గోపి, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్, సన్నీ, సద్దాం, రాజు, పాల్గొన్నారు.

తలసాని ఛాలెంజ్ కప్ ప్రారంభించిన క్రీడా చైర్మెన్



నవతెలంగాణ-బేగంపేట్

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా తలసాని చాలెంజ్‌కప్, రాష్ట్ర స్థాయి వాలీ బాల్ పోటీలను స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయులు గౌడ్, సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంచార్జితలసాని సాయి కిరణ్ యాదవ్ లు ప్రారంభించారు. నేడు,రేపు,5,6 తేదిలలో తలసాని ట్రస్ట్ ఆధ్వర్యంలో గాస్ మండి వాలీబాల్ గ్రౌండ్‌లో జరుగుతుందన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహిం చడానికి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని టీ ఆర్ ఎస్ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి సాయి కిరణ్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు బీఆర్ఎస్ స్కైలాబ్, దీపక్, వర్మ, ఆకుల హరి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఉప్పల్

రామాంతాపూర్ డివిజన్ శ్రీనగర్ కాలనికి చెందిన ముత్యాల ఉష అనే మహిళ రోడ్డు ప్రమాదానికి గురై బ్రెయిన్‌డెడ్ అయి మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఉప్పల్ బీజేపీ నాయకులు గడ్డం సాయికిరణ్ మంగళవారం మృతురాలి కుటుం బాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. మృతురాలి ముగ్గురు కూతుర్లు, ఒక కొడుకు చదువు బాధ్యతను తీసుకుంటానని భరోసానిచ్చారు. ఆయన వెంట వెంకటరెడ్డి, హనుమంతరావు, ఆవుల సుధాకర్, యండపల్లి సుదర్శన్ రెడ్డి, గడ్డం వెంకట్ సాయి, శివా రెడ్డి, రంజిత్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలలోపే మంజూరైన పనులు పూర్తి చేయాలి



నవతెలంగాణ-కాప్రా

ఎన్నికలలోపే మంజూరైన పనులు పూర్తి చేయాలని కార్పొరేటర్ జీహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతి సాయిజెన్ శేఖర్ అన్నారు. రాఘవేంద్ర నగర్‌లోని శివ నర్సింగ్ హోమ్ వెనుక వీధిలో సరైన రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో రూ.20 లక్షల నిధులు మంజూరు చేయించి రెండు నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభం కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. ఆయన వెంట డీఈ రూప, ఏఈ లింగారావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయకుమార్, బీఆర్ఎస్ నాయకులు మేకల ముత్యంరెడ్డి, అశ్వద్ధామరెడ్డి, విఠల్ యాదవ్, ప్రీతిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి : ఎస్‌ఎఫ్‌ఐ



నవతెలంగాణ-ఉప్పల్

రామంతపూర్‌లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో యూకేజీ విద్యార్థి హేమంత్ మృతికి కారణమైన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ అన్నారు. మంగళవారం ప్రజాసంఘాలతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూకే చదువుతున్న హేమంత్‌ను హోంవర్క్ చేయలేదని టీచర్ కొట్టడంతోనే మృతి చెందాడని హేమంత్ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థి మృతిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని విద్యాధికారులకు డిమాండ్ చేశారు. స్కూల్‌కి గ్రౌండ్, సరిపడా బిల్డింగ్స్, కనీస మౌలిక సదుపాయాలు లేకున్నా ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం సిగ్గు చేటన్నారు. శిక్షణ లేని టీచర్లతో విద్యా బోధన చేయడం దారుణం అన్నారు. ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని వాపోయారు. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా గుర్తింపు, కనీస మౌలిక సదుపాయాలు లేకుండా నడుపుతున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థి మృతికి కారకులైన టీచర్, స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని ఎంఈవో తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) ఉప్పల్ జోన్ కార్యదర్శి ఎర్రం శ్రీనివాస్, ఎండీ గౌస్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.అరుణ్, మణికంఠ, ఎస్ఎఫ్ఐ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం : బండారి



నవతెలంగాణ-ఉప్పల్

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానని బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం రామంతాపూర్ డివిజన్‌లోని గంధం జోత్స్న నాగేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ముందుకు నాయకుడిగా కాదు.. సేవకుడిగా వస్తున్నాని తెలిపారు. తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే ఐదేండ్లు మరింత సేవ చేయ డానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించ బోతుందన్నారు. కార్యకర్తల సైనికుల్లా పనిచేసి ఉప్పల్ గడ్డపై గులాబీ జెండా ఎగరేయాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, అంజన్న, మాజీ కార్పొరేటర్ మల్లయ్య, రాష్ట్ర మత్స్యశాఖ వైస్ చైర్మెన్ ముస్తాక్, డివిజన్ ప్రెసిడెంట్ రవి తదితరులున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-కాప్రా

కొంత కాలంగా అనారోగ్యానికి గురైన బొర్ర రమేష్ ఆస్పత్రిలో చికిత్స చేయించు కున్నారు. తన ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడంతో మాజీ మేయర్ రామ్మో హన్, చర్లపల్లి కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్‌ను కలిసి తన సమస్యను తెలిపారు. వారు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయించారు. బొర్ర రమేష్‌కు మంజూరైన రూ.లక్ష చెక్కును కార్పొరేటర్ శ్రీదేవి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు సీఎం కేసీఆర్‌కు, రామ్మోహన్, శ్రీదేవిలకు ధన్యవాదాలు తెలిపారు.

'మతోన్మాదం దేశానికి అరిష్టం' అంశంపై చర్చ



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో "మతోన్మాదం దేశానికి అరిష్టం" అనే అంశంపై మంగళవారం చర్చించారు. అంతకు ముందు కాప్రా సర్కిల్ మున్సిపల్ ఆఫీస్‌లోని గాంధీ విగ్రహానికి వెంకట సుబ్బయ్య, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ.. గాంధీ స్వేచ్ఛ, స్వాతంత్రాల కోసం పోరాడారని తెలిపారు. దక్షిణాఫ్రికాలో లా పట్టా పొందిన తర్వాత వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని చెప్పారు. దేశ స్వాతంత్రోద్యమంలో శాంతియుతంగా పోరాడారని తెలిపారు. హిందూ మతోన్మాదులు గాంధీని పొట్టను పెట్టుకున్నారని వాపోయారు. నేటి పాలకులు మతం పేరుతో ప్రజలపై, రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని చెప్పారు. దానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమానికి గగన్ కుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎస్.ఎన్.మూర్తి, రవి, యాదగిరిరావు, శివ న్నారాయణ, శివరామకృష్ణ, దాస్, చారి, వెంకటేశ్వరరావు, దుర్గాచారి, జయరాజ్, భాస్కర్‌రావు, ప్రసాద్‌బాబు, నరసింహ, చల్లా లీలావతి, ప్రవీణ, దువా, శారద పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని హెచ్ బీ కాలనీ ఫేజ్-2 మీసేవ వెనకాల నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ మంగళవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, స్థానిక నాయకులు ఉల్లెమ్ బాలరాజు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో తెలంగాణ నెంబర్ వన్



- కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్

అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలోఉందని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నానని తెలిపారు. మంగళవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు మైసమ్మగూడలో మంత్రి మల్లారెడ్డి పర్యటించి రూ.4కోట్ల 80లక్షల నిధుల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, మంచినీటి పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా దూసుకెళ్తుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మెన్ ప్రభాకర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే సంక్షేమ పథకాలు : మల్లారెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ,మళ్లీ బీఆర్ఎస్సే అధికారంలోకి వస్తుందని మల్లారెడ్డి అన్నారు. మంగళవారం పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన వివిధ సంక్షేమ పథకాల అమలు కార్యక్రమం, ప్రారంభోత్సవాల్లో పాల్గొని మాట్లాడుతూ.. కేసీఆర్ నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలను అమలు అవుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకం అందిందన్నారు. మూడోసారి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీర్జాదీగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ శివకుమార్ గౌడ్, కమిషనర్ నమ్య కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు ఉన్నారు.



యువతకు ఇషాసింగ్ ఆదర్శం

- మంత్రి మల్లారెడ్డి
- ఏషియన్ గేమ్స్ షుటింగ్ విభాగంలో 1బంగారు, 3 వెండి పతకాలు కైవసం
- ప్రోత్సాహకంగా రూ.10 లక్షల చెక్కు అందజేత



నవతెలంగాణ-మేడ్చల్

యువత ఇషాసింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి మల్లారెడ్డి అన్నారు. మల్లారెడ్డి యూనివర్సిటీలో బీబీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఇషాసింగ్ 19వ ఏషియన్ గేమ్స్‌లో పాల్గొని షుటింగ్ విభాగంలో ఒక బంగారు, మూడు వెండి పతకాలను గెలిచింది. మంగళవారం నగరానికి వచ్చిన సందర్భంగా సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో మల్లారెడ్డి మాట్లాడుతూ.. షుటింగ్‌లో బంగారు పతకం సాధించి మల్లారెడ్డి యూనివర్సిటీకి ఘన కీర్తి తెచ్చిందన్నారు. ఈ విజయాలు దేశానికి గర్వకారణమన్నారు. విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగంలో కష్టపడితే విజయం వరిస్తుందనడానికి ఇషాసింగ్ ఆదర్శమని కొనియాడారు. మంత్రి మల్లారెడ్డి ప్రోత్సాహకంగా రూ.10లక్షల చెక్కును అందజేశారు. అంతకు ముందు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో మల్లారెడ్డితో పాటు యాజమాన్య కమిటీ సభ్యులు శాలినిరెడ్డి, ప్రీతిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మల్లారెడ్డి, మహేందర్‌రెడ్డి, వైస్‌ఛాన్స్‌లర్ వీఎస్‌కే. రెడ్డి పాల్గొన్నారు.

సమాన హక్కుల సాధనకై ఉద్యమించాలి

- నారీ ర్యాలీ జయప్రదం చేయండి
- ఐద్వా జిల్లా కార్యదర్శి వినోద
- అక్టోబర్ 5న చలో ఢిల్లీ



నవతెలంగాణ-ఘట్కేసర్

మహిళలు సమాన హక్కుల సాధనకు సమరశీల ఉద్యమాలు చేయాలని, బీజేపీ 9ఏండ్ల పాలనలో మహిళలపై గ్యాంగ్ రేపులు, లైంగికదాడులు పెరిగాయని ఐద్వా మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం.వినోద అన్నారు. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం బిల్లు 2024 ఎన్నికల గేమ్ ప్లాన్‌లో భాగమని, చిత్తశుద్ధి ఉంటే ఈ ఎన్నికల్లోనే చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళల సమాన హక్కుల కోసం ఐద్వా ఆధ్వర్యంలో అక్టోబర్ 5 చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టబోతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో రావాలని కోరారు. మంగళవారం ఘట్‌కేసర్ మండలం పోచారం మున్సిపాల్టీ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్పలో ఐద్వా కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 76 ఏండ్లు దాటినా మహిళలపై హింస, లైంగికదాడులు ఆగలేదన్నారు. మైనర్ బాలికలపై జరుగుతున్న దాడులు స్త్రీల మనుగడకు ప్రశ్నార్ధకంగా మారిపోవడంతో. దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగతి సాధిస్తున్నప్పటికీ మహిళల పరిస్థితులు నానాటికీ దిగజారుతుండని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించాలని ఐద్వా 1996 నుంచి దశవారీగా ఉద్యమాలు నిర్మించిందన్నారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యురాలు ఎన్. సబిత మాట్లాడుతూ.. అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న మహిళలకు వేతనాల్లో వివక్ష కొనసాగుతుందన్నారు. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెలో ఉన్నారని తెలిపారు. వారందరూ కనీస వేతనం, ఉద్యోగాల పర్మినెంట్ కోసం సమ్మె చేస్తున్నారని చెప్పారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదని వాపోయారు. మహిళల హక్కులే మానవ హక్కులుగా పరిగణించాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు, గుర్రం నాగమణి, కార్యదర్శి చల్లగొండ అరుణ, ఉపాధ్యక్షురాలు అలివేల, అనసూర్య, సహాయ కార్యదర్శి సునీత, సుజాత, కల్పన, రేణుక, జ్యోతి, అరుణ, భారతమ్మ కావ్య, శ్రీలత, సుష్మ, రేవతి, శోభ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తాం'



నవతెలంగాణ-శామీర్‌పేట

ఉపాధ్యాయుల సంక్షేమానికి టీయూటీఎఫ్ కృషి చేస్తుందని టీయూటీఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జయసింహారెడ్డి అన్నారు. టీఎస్ యూటీఎఫ్ మండలాధ్యక్షుడు తిరుమలేష్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు జయసింహారెడ్డి హాజరయ్యారు. ప్రభుత్వం ప్రకటించిన 5శాతం ఐఆర్ అనేది సమంజసం కాదని, దాన్ని పున సమీక్షించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. బదిలీలు, పదోన్నతులు కోర్టు పరిధిలో ఉన్న అడ్డంకులు తొలగించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని జయసింహారెడ్డి కోరారు. కార్యక్రమంలో శామీర్‌పేట మండల టీయూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి కుమార్, కోశాధికారి తిరుమల ప్రసాద్, కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

మద్యం అక్రమంగా విక్రయిస్తున్న నలుగురు అరెస్ట్



నవతెలంగాణ-జవహర్‌నగర్

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్టు షాపుల విక్రేతలు పట్టుబడిన ఘటన పై జవహర్ నగర్ పోలీస్టేషన్‌లో చోటు చేసుకున్నది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్ నగర్ పోలీస్టేషన్ పరిధిలోని సీపీఐ కాలనీ, గిరిప్రసాద్ నగర్ , కేసీఆర్ నగర్, బీజేఆర్ నగర్, సాయిరాంనగర్‌లో గాంధీ జయంతి రోజున అక్రమంగా మద్యం నిల్వ చేసి అమ్ముతున్నారని విశ్వసనీయం సమాచారంతో పోలీసులు దాడి చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బుడిగె అశోక్, బింగి భారతి, గజబింకర్ శ్రీనివాస్, తల్ల జహంగి రౌడ్లపై కేసులు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న మద్యం రూ.90 వేలు విలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

'అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తాం'



నవతెలంగాణ-కీసర

దమ్మాయిగూడ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని మున్సిపల్ ఛైర్ పర్సన్‌వసూపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో సాధారణ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ పరిధిలో 1 నుంచి 18 వార్డుల్లో భూగర్భ మురికి కాలువ రిపేర్ కోసం రూ.10లక్షలు, పైప్ లైన్ రిపేరుకు రూ.10 లక్షలు, మోటార్ల రిపేర్‌కు రూ.10లక్షలు, పురపాలక పరిధిలోని హిందూ, ముస్లిం శ్మశాన వాటికల అభివృద్ధికి రూ. 33 లక్షలు కేటాయించేలా తీర్మానం చేశారు. 1 నుంచి 18 వార్డుల లో బీటీ ప్యాచ్ వర్క్ చేయుటకు రూ.10 లక్షలు, పిల్లల పార్క్ అభివృద్ధికి రూ.4 లక్షలు, బతుకమ్మ పండగ సందర్భంగా చెరువుల వద్ద ఏర్పాట్లకు రూ.7,43,500 ఖర్చు చేసేలా తీర్మానాలు చేశారు.

ఈ సమావేశం లో మున్సిపల్ కమిషనర్ రాజ మల్లయ్య, వైస్ చైర్మెన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, డీఈఈ చిరంజీవులు, టీపీవో శ్రీధర్ ప్రసాద్, మేనేజర్ వెంకటే శం, కౌన్సిలర్లు నాను, సుజాత, వెంకటేష్, వెంకటేష్, స్వప్న సరిత, శ్రీలత, వెంకట రమణ, అనురాధ, రమేష్‌గౌడ్, శ్రీహరి గౌడ్, కో ఆప్షన్ వహీదా బేగం, చెన్నారెడ్డి, సానిటరి ఇన్స్‌స్పెక్టర్ ప్రభు పాల్గొన్నారు.

ఎల్లంపేట్‌లో చిన్నారులపై వీధి కుక్కల దాడి

- ఇద్దరికి తీవ్ర గాయాలు
- మరో నాలుగురికి స్వల్ప గాయాలు




నవతెలంగాణ-మేడ్చల్

చిన్నారులపై వీధి కుక్కల దాడి చేసిన ఘటన మండల పరిధిలోని ఎల్లంపేటలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లంపేట్ గ్రామానికి చెందిన రుత్విక్(3), కౌశిక్ (4)తో పాటు మరో నలుగురు చిన్నారులు వారి ఇంటి ఎదుట ఆడుకుంటుండగా వీధి కుక్కలు హఠత్తుగా దాడి చేశాయి. ఇద్దరు చిన్నారుల తల, చెంపపై గయాలైయ్యాయి. మరో నలుగురికి స్వల్ప గాయాలైయ్యాయి. వారిని స్థానికులు ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ విధి కుక్కల స్వైర్య విహారంపై గతంలోనే గ్రామ పంచాయతీ అధికారులు, పాలకవర్గ సభ్యులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్లాస్టిక్ ప్రాసెసింగ్ రంగంలో శిక్షణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఘట్కేసర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సెంట్రల్ ఆఫ్ పెట్రో కెమికల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఘట్కేసర్ మండ ల ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన సెంట్రల్ ఆఫ్ పెట్రోకెమికల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ చెర్లపల్లి హైదరాబాద్ సంస్థ వారు మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్లాస్టిక్ ప్రోసెసిం గ్ రంగంలో శిక్షణ కల్పించి తద్వారా ఉపాధి కల్పించుచున్నారు. మండలంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఇది మంచి అవకాశం అని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల ని ఎంపీపీ తెలిపారు.

శిక్షణ వివరాలు ఇలా..

మెషీన్ ఆపరేటర్ అసిస్టెంట్ ప్లాస్టిక్ ప్రోసెసింగ్

విద్యార్హత

8వ తరగతి పాస్, ఆపైన వయసు 18-35 సంవత్స రాలు. ఈ శిక్షణకు యువతీయువకులు ఇద్దరూ అర్హులు. శిక్షణా కాలంలో ఉచిత భోజన, హాస్టల్ వసతి ఉంటుంది. శిక్షణ కాలం ముగిసిన తదుపరి అందరికీ ప్రయివేటు రంగంలో ఉద్యోగం కల్పిస్తారు. శిక్షణ కోసం తీసుకరావల్సిన

సర్టిఫికెట్స్ :

దరఖాస్తు ఫారం విద్యార్హతలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు కాపీ, నాలుగు ఫొటోలు, ఈ నెల 5వ తేదీన మండల పరిషత్ ఆవరణలో 10 గంటలకు హాజరు కావాలి. మరింత సమాచారం కోసం 6281739511 నంబర్ సంప్రదించాలి.

గురుకుల మహిళా కళాశాలలో పర్సనాలిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం



నవతెలంగాణ-శామీర్‌పేట

మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా (జగద్గిరిగుట్ట) కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ చేతన ఆధ్వర్యంలో మంగళవారం పర్సనాలిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ టీం హైదరాబాద్ సొసైటీ నుంచి సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ డి. రంజిత్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నుంచి ప్రేరణ పొందిన సి. శ్రీరామ్, డి. సుధాకర్‌లు కళాశాలకు విచ్చేసి విద్యార్థులకు సాధారణ విద్యతో పాటు కొత్త నైపుణ్యాలను నేర్పించడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, దీనిలో భాగంగా వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు కళాశాలలో నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్ పేర్కొన్నారు.

ఆస్పత్రి మంజూరుపై హర్షం



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గానికి 100 పడకల ఆస్పత్రి మంజూరు చేయడంతో ఎంబీసీ మాజీ చైర్మెన్, బీఆంఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, గంధం నాగేశ్వర్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఆస్పత్రి జీవో రావడానికి కృషి చేసిన సీఎం కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. జీవో కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయస్థాయి షార్ట్‌పుట్ పోటీలకు గురుకుల విద్యార్థిని ఎంపిక



నవతెలంగాణ-శామీర్‌పేట

ఈనెల 2న కరీంనగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి షార్ట్‌పుట్ పోటీల్లో శామీర్‌పేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో బీజెడ్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎస్. బుచ్చమ్మ షార్ట్‌పుట్, డిస్కస్‌త్రోలో సెకండ్ ప్లేస్ సాధించింది. విద్యార్థి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని కళాశాల ప్రిన్సిపాల్ ఇస్రత్, పీడీ అరుంధ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

లైంగికదాడికి యత్నించిన నిందితుడిపై కేసు నమోదు

నవతెలంగాణ-బోడుప్పల్

చిన్నారిపై లైంగికదాడికి యత్నించిన నిందితుడిని అరెస్టు చేసి పోక్సో కేసు నమోదు చేసినట్లు మేడిపల్లి సీఐ సైదులు తెలిపారు. మల్లికార్జున నగర్‌లోని జిమ్ లో పని చేసే యువకుడు ఏడు ఏండ్ల చిన్నారికి చాక్లెట్ అశ చూపి లైంగికదాడికి యత్నించాడు. బాలిక కేకలు వేయడంతో బాలిక తల్లిదండ్రులు, చుట్టు పక్కల వాళ్లు బాలికను కాపాడారు. విషయం తెలుసుకన్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

మేడ్చల్ డీసీసీగా నక్క ప్రభాకర్ గౌడ్?



- నందికంటి శ్రీధర్ రాజీనామాతో తెరపైకి
- బీసీ నేతగా జిల్లాలో మంచి పేరు

నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షుడిగా ఉన్న నందికంటి శ్రీధర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంతో ఇప్పుడు ఆ పదవీకి ఇటీవలి కాలంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతో పాటు నక్క ప్రభాకర్ గౌడ్‌తో భర్తీ చేస్తారనే ఊహాగానాలు మొదలయ్యాయి. మైనంపల్లి హన్మంతరావు కాంగ్రెస్ పార్టీలో చేరికను వ్యతిరేకిస్తూ డీసీసీ అధ్యక్షుడిగా ఉన్న నందికంటి శ్రీధర్ రాజీనామా చేయడంతో ఖాళీ అయిన డీసీసీ పదవీని సీనియర్ నేతైన నక్క ప్రభాకర్ గౌడ్‌తో భర్త చేయడం ద్వారా బీసీలకు సముచిత స్థానం కల్పిం చడంతో పాటు జిల్లాలో సీనియర్ నేతగా ఉన్న నక్క ప్రభాకర్‌గౌడ్‌కు ప్రాధాన్యత కల్పించినట్లు అవుతుందనే భావన అధిష్టానం దృష్టిలో ఉన్నట్లుగా తెలుస్తోంది.

4

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
బుధవారం | అక్టోబర్ 04, 2023 | www.navatelangana.com

ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ను వారి నివాసం వద్ద కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మల్కాజిగిరి సబ్ రిజిస్ట్రర్‌ను కలిసిన కార్పొరేటర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి సబ్ రిజిస్ట్రర్‌గా బాధ్యత లు చేపట్టిన అరవింద్ శెట్టిని వాజపాయి నగర్ లోని వారి కార్యాలయంలో మంగళ వారం వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలబొకే అందచేసి శుభాభినం దనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ యాదవ్, మని రత్నం, సంతోష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

'శేరిలింగంపల్లి'ని అగ్రగామిగా తీర్చిదిద్దుతా

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ
- అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ - కూకట్‌పల్లి

ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకంలో మంత్రి కేటీఆర్ సహకారంతో శేరిలింగంపల్లి నియోకజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెస్ట్ సాయి నగర్, ఈస్ట్ సాయి నగర్, శ్రీ తులసి నగర్, తులసి నగర్, జీఎస్ ఆర్ నగర్ ,జన్మ భూమి కాలనీ, గణేష్ నగర్,ఉజ్జైని మహంకాళి నగర్, గాంధీ నగర్, కమలమ్మ బస్తి ,మహావీర్ నగర్, ఇంద్రహిల్స్ కాలనీ, మహంకాళి నగర్,జయనగర్ కాలనీలలో రూ.2 కోట్ల 30 లక్షల అంచనావ్యయంతో, చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని పేర్కొన్నారు. అదేవిధంగా ఆల్విన్ కాలనీ డివిజన్ అభివద్ధికి బాటలు వేస్తూ, సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరంగా ఉందని, అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని ,సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. అలాగే త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని వెస్ట్ సాయి నగర్, ఈస్ట్ సాయి నగర్, శ్రీ తులసి నగర్, తులసి నగర్, జీఎస్ఆర్ నగర్ కాలనీల లో రూ.94 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, జన్మభూమి కాలనీ, గణేష్ నగర్,ఉజ్జైని మహంకాళి నగర్, గాంధీ నగర్, కమలమ్మ బస్తి ,మహవీర్ నగర్, లో రూ.80 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, ఇంద్రహిల్స్ కాలనీ, మహంకాళి నగర్,జయ నగర్ కాలనీలలో రూ 56 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, సీసీరోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు

వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ 33, 34 బ్లాక్ కాలనీలలో రూ. తొమ్మిది లక్షలు ఎమ్మెల్యే సీడీపీ ఫండ్స్ తో ఏర్పాటు చేసిన 70 సీసీ కెమెరాలను జగద్గిరిగుట్ట పీఎస్ సీఐ క్రాంతి కుమార్, కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావులతో కలిసి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలలో నేరాలు అరికట్ట డానికి సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పడుతాయని, అందుకు కాలనీ వాసులు ముందుకు రావడం చాలా అభినందనీయం అన్నారు. శాంతి భద్రతలు కాపాడటానికి పోలీస్ అధికారులు ఎంతగానో కృషి చేస్తున్నారని,సీసీ కెమెరాల ఏర్పాటు పై కాలనీ వాసులకు విస్తృత ప్రచారం తో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. అన్ని కాలనీల వాసులు ముందుకు వచ్చి తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వెంకటేశ్వర నగర్ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని, మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అని, ఏ చిన్న సమస్య తన దృష్టికి వచ్చినా పరిష్కరిస్తానని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయ శక్తులు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, బీఆర్ఎస్ నాయ కులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, హరినాథ్, ఆంజ నేయులు, లక్ష్మీ నర్సయ్య, చంద్రమోహన్ సాగర్, శ్రావణి రెడ్డి, విద్యాసాగర్, శివసాగర్, సంపత్, శ్రీను,సోమేశ్, చిన్న, బారతమ్మ, కమలమ్మ, నర్సవ్వ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



నియంతలా ప్రధాని మోడీ పాలన



- జిల్లా రైతు సంఘం ఇన్‌చార్జ్ దశరథ
- ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట

దేశంలో ప్రధాని మోడీ పాలన నియంతలా కొనసాగుతున్నదని మేడ్చల్ జిల్లా రైతు సంఘం ఇన్‌చార్జి సిహెచ్. దశరథ అన్నారు. ఉత్తరప్రదేశ్ లఖింపూర్ కేరి ప్రాంతంలో రైతులు చేస్తున్న ప్రదర్శన పై నుంచి కారును నడిపి కొంతమంది రైతులు , జర్నలిస్టు మరణానికి కారణమైన కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రా ను చట్టప్రకారం తక్షణం శిక్షించాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రంగారెడ్డి నగర్ డివిజన్, ఐడీపీఎల్ కాలనీ చౌరస్తాలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మల నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి సామాల వెంకటరెడ్డి , సీపీఐ, ఏఐటీయూసీ, నాయకులతో కలిసి దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోర వైఫల్యం చెందిందన్నారు. స్వామినాథన్ సిఫారసుల మేరకు పంటలకు కనీస మద్దతు ధర చెల్లించాలని, కౌలు రైతులను గుర్తించి రుణ హరిత కార్డులను ఇవ్వాలని, వారికి రుణాలు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 57 సంవత్సరాల నిండిన రైతులకు పదివేల పెన్షన్ ఇవ్వాలని, రైతుల పైన పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. రైతు సంఘం జిల్లా కోశాధికారి పి. నరసయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వంగాల శ్రీనివాస్ ,నాయకులు డి. జంగయ్య పి. చైతన్య, డి.యాదగిరి, నరసింహారెడ్డి, మల్లారెడ్డి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

ప్రజలకు మెరుగైన వసతుల కల్పనే ప్రభుత్వం లక్ష్యం

- ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



నవతెలంగాణ-బాలానగర్

ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన వసతుల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తున్నట్టు ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తెలిపారు. మంగళవారం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శివశంకర్ నగర్‌లో నూతనంగా రూ.20 లక్షల నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులను వాటర్ వర్క్స్ డీజీఎం శంషీర్‌తో కలిసి కార్పొరేటర్ పర్యవేక్షించారు. మౌలికమైన వసతులతో పాటు సౌకర్యవంతమైన డ్రయినేజీ వ్యవస్థ, రహదారుల కల్పన దిశగా విస్తతంగా పనులను చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ తోడ్పాటుతో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు సహాయ సహకారాలతో ప్రతీ అభివృద్ధి పనిలో ఫతేనగర్ డివిజన్ ఆదర్శంగా ముందుకు సాగుతున్నట్టు, నిధులను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. పనుల్లో ఏమాత్రం నాణ్యతా లోపాలు లేకుండా అత్యంత పకడ్బందీగా పర్యవేక్షించి పూర్తి చేయాలని వాటర్ వర్క్స్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, బాలకష్ణ, శ్రీనివాస్, రవీందర్ గౌడ్, సాయినాథ్ గౌడ్, భాగయ్య, లతీఫ్, మాలిక్, సురేందర్ నాయుడు పాల్గొన్నారు.

రిక్షా తొక్కి నిరసన వ్యక్తం చేసిన ఆశావర్కర్లు



నవతెలంగాణ-బాలానగర్

సమస్యలను పరిష్కరించాలని ఆశావర్కర్లు మంగళవారం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలోని మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట రిక్షా తొక్కుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆశావర్కర్లు మాట్లాడుతూ తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేయాలని, తమకు ఫిక్స్ వేతనంగా రూ.18 వేలు ఇవ్వాలని, పీఎఫ్, హెల్త్ కార్డులు, రిటర్మెంట్ బెనిఫిట్, ప్రమాద బీమా రూ. ఐదు లక్షలు కల్పించాలని కోరారు. ఆశాలకు, ఏఎన్ మ్ లుగా అవకాశాలు కల్పించాలని, ఎలక్ట్రికల్ వెహికల్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు సౌభాగ్యమ్మ, అనిత, సబియా, జీనా మౌనిక, డి. అనిత, సిద్దిక, ఎం. మౌనిక, స్వాతి, ఎస్. విజయలక్ష్మి, సరళ, కనకదుర్గ, జె. స్రవంతి, వై.వినోద, సుమలత, శ్రీదేవి, పుష్పలీల, పుష్ప, మంజుల, ఏ. విజయ తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్య పరిష్కారానికి చర్యలు



- కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ- నేరేడ్ మెట్

బాలాజీ కాలనీలో డ్రయినేజీ సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నామని నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం డివిజన్ పరిధిలోని ఆర్కేపురం బాలాజీ కాలనీలో డ్రయినేజీ లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాలనీ వాసులు చాలా రోజుల నుంచి డ్రయినేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని,ఈ సమస్యలను గుర్తించి తాను నిధులు మంజూరు చేయించినట్టు చెప్పారు. నేడు ఈ పనులు ప్రారంభం కావడంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ వైస్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, వాటర్ బోర్డు మేనేజర్ నవీన్, కాలనీ అధ్యక్షుడు జయరాం,శివ,మహేష్,రాజేష్, శ్యామ్, పాపిరెడ్డి, రాము లు, మల్లేష్, నవీన్, కిషోర్, ఉత్తమ్‌రెడ్డి, రోహిత్,అవినాష్, సుమన్‌సింగ్, ఈశ్వర్, ప్రసాద్, రేణుక, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలి



నవతెలంగాణ-మల్కాజిగిరి

దివ్యాంగులకు ఉద్యోగ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎస్ వినయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో రాష్ట్ర వికలాంగుల వయోవద్దులు శిశు సంక్షేమ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ బి.శైలజకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2018 లో నోటిఫికేషన్ విడుదల చేసి సీనియర్ అసిస్టెంట్ పోస్టులు మాత్రమే ఇవ్వడం జరిగిందని.. అటెండర్, కమిటి, వాచ్ మెన్ పోస్టులు కరోనా కారణంగా రద్దు చేశారన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు నోటిఫికేషన్ విడుదల చేయలేదని చెప్పారు. కావున ధివ్యాంగులను దష్టిలో పెట్టుకొని చదువుకున్న నిరుద్యోగ దివ్యాంగుల భవిష్యత్ గురించి ఆలోచించాలని కోరారు. అదేవిధంగా డబుల్ బెడ్రూం ఇండ్లు మల్కాజిగిరిలో 100 శాతంలో కేవలం 40 శాతం మాత్రమే వచ్చాయి అని.. అవి కూడా పై అంతస్తులో ఇవ్వడం వల్ల దివ్యాంగులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కావున మిగిలిన వారికి ఇండ్లు మంజూరు చేయించాలని కోరారు. కార్యక్రమంలో అర్.కృష్ణ నాయక్, నాగయ్య, బి.లక్ష్మి, శాంతి, శంకరమ్మ, జ్యోతి, వై.రాము, రుకున బేగం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వానికే ప్రజలు నీరాజనాలు



నవతెలంగాణ-బాలానగర్

కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీ, మజీద్ గల్లీలో ఇటీవల చేపట్టిన వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతాప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేశారని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం జీహెచ్ఎంసీ ఇంజనీర్ ఏఈ రషీద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములుతో కలిసి కార్పొరేటర్ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులను అధికారులు ఎప్పటికప్పుడూ పర్యవేక్షించి సకాలంలో పనులు పూర్తి చేసినందుకు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డివిజన్ పరధిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఆయా ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన వసతుల కల్పనే లక్ష్యంగా అభివద్ధికి కషి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు రాబోయే ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాజా, నాయకులు రంగం పేట్ శ్రీనివాస్ ముదిరాజ్, బాలకష్ణ చారి, మహమ్మద్ ఇర్ఫాన్, మహేందర్ రెడ్డి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



- సంఘ సేవకులు అబ్దుల్ ఖాదర్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

క్యామియో కార్పొరేట్ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ చేపట్టిన జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని సంఘ సేవకులు, వార్డు సభ్యులు ఎండి.అబ్దుల్ ఖాదర్ సూచించారు. మంగళవారం, బుధవారం, గురువారం మూడు రోజులపాటు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి, గాంధీనగర్ కమ్యూనిటీ హాల్లో స్థానిక యువ నాయకులు తుమ్మ నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాబ్ మేళా కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో సుమారు 7 కంపెనీలకు సంబంధించి 300 ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సంబంధిత కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నిరుద్యోగ యువత ఉపాధి కోసం ముందుకు వచ్చిన ఆయా కంపెనీల ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్ర మంలో నాయకులు బాలునేత ,సతీష్ గట్టోజి, అల్లావుద్దీన్, రమేష్ గౌడ్, మన్సూర్, నాగరాజ్ ,రహీం, సంస్థ హెచ్ఆర్ మేనేజర్ మనీషా సహామీ ,టీం లీడర్ అర్బాజ్ తదితరులు పాల్గొన్నారు.

మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ మంగళవారం మౌలాలి మసీదును సందర్శించారు. కమిషనర్ వెంట మల్కాజిగిరి డీసీపీ జానకి దరవత్, ఏసీపీలు, ఇతర అధికారులు ఉన్నారు.

నవతెలంగాణ-నేరేడ్ మెట్





బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం



- మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

రాష్ట్రంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి రాజశేఖర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకు పోతున్నదన్నారు. కేసీఆర్ నాయకత్వం లో కొనసాగుతున్న అభివృద్ధి, అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు రక్షణ అని, అవే హ్యాట్రిక్ విజయానికి దోహదపడుతుందని చెప్పారు. ఇవన్నీ గుర్తించి ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇతర పార్టీలు మాటలకే పరిమితమయ్యా యని, సీఎం కేసీఆర్ మాత్రం చేతల్లో చేసి చూపిస్తున్నారన్నారు. తాను నిరంతరం కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. పార్టీ విజయం కోసం కార్య కర్తలు అహర్నిశలు పని చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మురుగేష్, నాయకులు మార య్య, జేఏసీ వెంకన్న, కృష్ణ మూర్తి, డివిజన్ ప్రెసిడెంట్ సురేశ్, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ ,శ్రీనివాస్,ఉమేశ్ చారి తదితరులు పాల్గొన్నారు.

'మైనారిటీలు బీఆర్ఎస్‌కు మద్దతు తెలపాలి'

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఆ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. మౌలాలిలో నివాసం ఉండే మహ్మద్ సాధిక్‌ను మంగళవారం ఆయన కలిసి మైనారిటీలు అందరూ బీఆర్ఎస్‌కు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దష్టికి తీసుకురా వాలన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మైనా రిటీలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులై న వారందరికీ అందేలా కృషి చేస్తానని చెప్పారు. మల్కాజిగిరిలో బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపి, భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మహ్మద్ సాధిక్ మాట్లా డుతూ మర్రి రాజశేఖర్ రెడ్డి కే తన మద్దతు అని, ఆయన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



కాంగ్రెస్ హయాంలోనే ప్రజలు సుభిక్షం



- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే దేశ, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. గాజుల రామారం, జగద్గిరిగుట్ట డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ , బీజేపీలకు చెందిన సుమారు 200 మంది యువకులు మంగళవారం ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాహుల్ గాంధీ ,రాష్ట్రంలో రేవంత్ రెడ్డిలు పేద బడుగు బలహీన వర్గాల కోసం చేస్తున్నటువంటి పోరాటాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ దేశంలో ప్రభంజనం సష్టించబోతుందనిచెప్పారు. అధికారం చేపట్టిన తర్వాత అమలు చేయబోతున్న ఆరు సంక్షేమ పథకాలను ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ప్రకటించడంతోనే ఆయా పార్టీల దిమ్మతిరిగిపోయిందని కాంగ్రెస్ పార్టీ వస్తేనే వారి తలరాతలు మారుతాయని ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారన్నారు . బీజేపీ, బీఆర్ఎస్‌లు అమలుకు నోచుకోని పథకాలు ప్రవేశపెట్టి మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెడితే నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కొద్ది రోజుల్లో ఆయా పార్టీల నుండి భారీ చేరికలు ఉంటాయని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మైనారిటీ విభాగం అధ్యక్షులు లాల్ మహమ్మద్, బీసీ విభాగం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, గాజులరామారం డివిజన్ అధ్యక్షులు దండే రాజు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, పున్నన్న అభిమానులు పాల్గొన్నారు.



ఉద్యోగులు ఆందోళన చెందొద్దని ఉద్యోగుల జేఏసీ చైర్మెన్, టీఎన్జీవోస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బి.రవి ప్రకాష్ తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగినీ తన కుటుంబ సభ్యుడుగా భావించి వారి ఆర్థిక భారాన్ని తగ్గిస్తూ వారి ఆకాంక్షలు నెరవేరుస్తూ పీఆర్సీ కమిటీ ఏర్పాటు చేయడంతోపాటు 5శాతం మధ్యంతర భృతి చెల్లించాలని సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం ఆనందదాయకమని తెలిపారు. జిల్లాలోని ఉద్యోగులు సమన్వయం పాటించాలని, ఐ.ఆర్ ప్రకటనపై రాష్ట్ర సంఘం దృష్టికి తీసుకు వెళ్లి వారి ఆదేశాలను ప్రభుత్వం పునర్ సమీక్ష చేయాలని కోరుతామని తెలిపారు. ఉద్యోగులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

రేస్ క్లబ్ స్టీవార్డ్ భూషన్‌రెడ్డికి అభినందనలు



నవతెలంగాణ- సంతోష్ నగర్

మలక్‌పేట్ రేస్ క్లబ్ స్టీవార్డ్‌గా మలక్ పేట్ నియోజకవర్గానికి చెందిన భరత్ భూషణ్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా మలక్ పేట్ పీస్ కమిటీ సభ్యులు కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి మంగళవారం స్థానిక నాయకులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భరత్ భూషణ్ రెడ్డికి ఈ పదవి రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో చీపురు రాజారావు గౌడ్, చల్లారు చంద్రశేఖర్ రెడ్డి, సిహెచ్ కృపాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి'



నవతెలంగాణ - తుర్కయంజాల్

ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కమిటీ కోరింది. ఈ మేరకు మంగళవారం కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ రాగన్నగూడలోని విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తర్వాత ఏఈకి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కర్రత్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇల్లారి భాస్కర్ మాట్లాడుతూ 342 జీఓ ప్రకారం ఎస్టీ, ఎస్సీ వారికి ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల నాయకులు కెంసారం సత్యనారాయణ, బి మాలాద్రి, కే కుమార్, కే ఆదామ్, కే రాజు, గ్రామ కమిటీ సభ్యులు దావీదు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీపీలను పరిశీలించిన ఎండీ దానకిశోర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తుది దశ నిర్మాణంలో ఉన్న ఎస్టీపీలను జలమండలి ఎండీ దానకిశోర్ మంగళవారం పరిశీలించారు. ఫతే నగర్, మియాపూర్ - పటేల్ చెరువు మురుగు నీటి శుద్ధి కేంద్రాల్ని మంగళవారం సందర్శించిన ఎండీ పలు సూచనలు చేశారు. మొదటిగా ఫతే నగర్ (133 ఎంఎల్డీ సామర్థ్యం) ఎస్టీపీకి వెళ్లి అక్కడ జరుగుతున్న పనులు పరిశీలించారు. ఎస్టీపీ నిర్మాణం తుది దశలో ఉన్నందున ప్రధాన పనులతో పాటు చిన్న పనులపైనా దృష్టి సారించాలని ఆదేశించారు. అదనపు కార్మికుల బందాలను సమకూర్చుకుని 3 షిఫ్టుల్లో పని చేసేలా చూడాలని సూచించారు. ఇటు సివిల్ పనులు, అటు యంత్రాల బిగింపు పనులు సమాంతరంగా చేపట్టాలని సూచించారు. తర్వాత మియాపూర్ పటేల్ చెరువు (10 ఎంఎల్డీల సామర్థ్యం) ఎస్టీపీ వద్దకు వెళ్లారు.

రెండు ఎస్టీపీల ప్రాంగణాల్లో అంతర్గత రహదారులు, సుందరీకరణ, పెయింటింగ్ పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, ఎస్టీపీ సీజీఎంలు రఘు, సుజాత, జీఎంలతోపాటు ఇతర అధికారులు నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదలను కంటికి రెప్పలాగా చూసుకుంటున్న బీఆర్ఎస్

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ- బడంగ్ పేట్

నిరుపేదలను బీఆర్ఎస్ ప్రభుత్వం కంటికి రెప్పలాగా చూసుకుంటుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.4 కోట్లా 5లక్షల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి పనులకు మంగళవారం మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్‌లతో కలిసి మంత్రి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రూ.4 కోట్లా 5 లక్షల నిధులతో 23, 9, 27, 8, 7, 6 డివిజన్లలో మొత్తం 24 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా ప్రతి నిరుపేద కళ్లల్లో సంతోషం నింపటం కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి రాబోయేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.

అనంతరం మంత్రి పలు కాలనీల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సుమన్ రావు, డీఈఈ జ్యోతి, కార్పొరేటర్లు రాళ్లగుడెం సంతోషి శ్రీనివాస్ రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, తోట శ్రీధర్ రెడ్డి, గూడెపు ఇంద్రసేన, గడ్డం లక్ష్మారెడ్డి, దడిగే శంకర్, సూర్ణగంటి అర్జున్, పి.శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మర్రి జగన్ మోహన్ రెడ్డి, గుర్రం ప్రసన్న వెంకట్ రెడ్డి, ఈ.ఎల్.వి.అశోక్, ఖలీల్, నాదర్ గుల్ రైతు సహకార సంఘం బ్యాంకు చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌కు తరలివెళ్ళిన కార్మికులు



నవతెలంగాణ - తుర్కయంజాల్

మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎన్ఎంఆర్, ఫిక్స్‌డ్ పే, కనీస వేతనం రూ.21వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్మికులు హైదరాబాద్ కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి డి కిషన్ సీఐటీయూ జెండా ఊపి కార్మికులను హైదరాబాద్‌కు తరలించారు. అనంతరం ఆయన మాట్లాడతూ మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ తదితర ఇతర సిబ్బందినీ వెంటనే పర్మినెంట్ చేయాలని, ఆంధ్రప్రదేశ్ లో ఇస్తున్నట్లుగా మున్సిపల్ కార్మికులకు రూ.21వేలు వేతనం, ఆ లోపు 11వ పీఆర్సీ కమీషన్ సిఫారసు చేసిన రూ.19,000లు, రూ.22,900లు, రూ.31,040లు కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలని కోరారు. జిల్లాలో ఉన్న మున్సిపల్ కార్పొరేషన్లలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్మికులతో పాటు సమానంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో శక్తికి మించి శ్రమిస్తున్న మున్సిపల్ వర్కర్లందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలన్నారు. ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.25 లక్షల ఇన్సూరెన్స్ ప్రవేశపెట్టాలని, గృహలక్ష్మీ పథకాన్ని మున్సిపల్ కార్మికులందరికీ వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు యం. సత్యనారాయణ, ఎన్ యాదగిరి, తుర్కయాంజాల్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎస్ నగేష్ నాయకులు మురళీ, రంగయ్య, మహేష్, మహిపాల్, వస్తాద్, రవి, పుష్పమ్మ, పోన్నమ్మ స్వరూప, లక్ష్మమ్మ జంగమ్మ, లక్ష్మీ అరుణ, దీపిక, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌కు ఎమ్మెల్యే అభ్యర్థి అభినందనలు



నవతెలంగాణ - సంతోష్ నగర్

ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌కు బీఆర్ఎస్ మలక్‌పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తీగల అజీత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ ఐటీ సెక్టర్‌గా మలక్ పేట్ మారబో తుందన్నారు. ఐటీ టవర్ ఏర్పాటుతో బెంగళూరు కంటే హైదరాబాదులో ఎక్కువ ఐటీ ఉద్యోగాలు యువతకు లభిస్తాయన్నారు. హైదరాబాద్ అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మంత్రి కేటీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అనంతరం మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విపత్కర పరిస్థితులను తట్టుకొని అభివృద్ధి చేశాం



- ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - హస్తినాపురం

విపత్కర పరిస్థితులను తట్టుకొని ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం అని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని హస్తినాపురం డివిజన్‌లో ఉన్న అనుపమ నగర్ కాలనీ, విశ్వేశరయ్య కాలనీ, ద్వారక నగర్ కాలనీ, షిరిడీ సాయి నగర్ కాలనీ, సాయి ప్రకాష్ నగర్ కాలనీలతో పాటు పలు కాలనీలలో సుమారు రూ.5.40 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో సుమారుగా రూ.3700 కోట్లతో అభివృద్ధి పనుల నిర్మాణాలు చేపట్టామని అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితులను తట్టుకొని ఎల్బీనగర్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని సాగర్ రింగ్ రోడ్డు బీఎన్‌రెడ్డి నగర్ వరకు కూడా ఫ్లై ఓవర్ల నిర్మాణం చేపట్టేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వారికి చిత్తశుద్ధి వుంటే అభివృద్ధిని చూసి మాట్లాడాలని.. లేకుంటే ఎలాంటి సవాల్‌కైన బీఆర్ఎస్ పార్టీ సిద్ధమని అన్నారు. రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని 3వ సారి గెలిపించుకొని మోడల్ ఎల్బీనగర్‌ను రూపొందిస్తాం అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆందోజ్ సత్యం చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ మే రెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు రమావత్ పద్మ శ్రీనివాస్ నాయక్, గజ్జల మధుసూధన్ రెడ్డి, నాగి రెడ్డి, నారగోని శ్రీనివాస్ యాదవ్, లోహిత్ రెడ్డి, విశ్వేశ్వరయ్య నగర్ కాలనీ ప్రతినిధులు మంఖాల శేఖర్ రెడ్డి, ఎస్.ఐలేష్ గౌడ్, అమర్నాథ్, అనుపమ నగర్ కాలనీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, మధుకర్ యాదవ్, ద్వారక నగర్ కాలనీ ప్రతినిధులు శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే



నవతెలంగాణ- సంతోష్ నగర్

చంపాపేట్ డివిజన్ నారాయణ ఈ టెక్నో పాఠశాల నందు మంగళవారం గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రాండ్ పేరెంట్స్ తమ తమ మనవడు, మనవరాళ్ళతో ఆటలు, వినోద కార్యక్రమాల్లో సంతోషంగా పాల్గొన్నారు. తర్వాత వారికి పిల్లలతో ఉన్న అనుభందాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన పిల్లలకు పెద్దల పట్ల గౌరవం, మర్యాదలు, నైతిక విలువలు తెలుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో డీ.ఓ.ఎమ్ గోపాల్ రెడ్డి, ఎ.జి.ఎమ్ హేమాంబర్, ప్రధానో పాధ్యాయులు రోహిణి, వైస్ ప్రిన్సిపల్స్ భాగ్యలక్ష్మి, బిందు, ఎ.డి గీత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పాత నేరస్తులతో ప్రమాణం చేయించిన సీఐ



నవతెలంగాణ-వనస్థలిపురం

నేరాల నివారణలో భాగంగా వనస్థలిపురం పోలీస్ స్టేషన్ సీఐ జలంధర్ రెడ్డి 14 మంది పాత నేరస్తులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో సత్ప్రవర్తన తీసుకురావాలన్న ఉద్దేశంతో వారి చేత ప్రమాణం చేయించిన ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్లో మంగళవారం చోటుచేసుకుంది. సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వనస్థలిపురం కాంప్లెక్స్ నివాసి అవతర పురం ప్రవీణ్, సాహిబ్ నగర్ నివాసి మహమ్మద్ హుస్సేన్, వనస్థలిపురం లక్ష్మీ నగర్ కాలనీకి చెందిన బనావత్ చందు, ఇంజాపూర్ సాయి ప్రియ కాలనీకి చెందిన కుర్ర పద్మ, ఇంజాపూర్ తుల్జా భవాని కాలనీకి చెందిన కుర్ర శిల్ప, యాచారానికి చెందిన హనుమంత్ ఈశ్వర్, కమలానగర్‌కు చెందిన నరేష్, వనస్థలిపురం సాయి నగర్ కాలనీకి చెందిన రవీంద్ర ప్రసాద్, మన్సూరాబాద్ శ్రీరామ్ నగర్‌కు చెందిన చంద్రశేఖర్, మన్సూరాబాద్‌కు చెందిన డీ రెడ్డి ఉదయ రెడ్డి, భూపేష్ గుప్తా నగర్‌కు చెందిన బాల బ్రహ్మం, బీఎస్ రెడ్డి నగర్‌కు చెందిన వినయ్ మోరియా, వనస్థలిపురానికి చెందిన శివకుమార్, జై సాయిరాంలను వనస్థలిపురం పోలీసులు అదుపులోకి తీసుకుని హయత్ నగర్ తహసీల్దార్ సునీత ముందు హాజరు పరిచినట్లు సీఐ జలంధర్ రెడ్డి తెలియజేశారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా



- ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

నవతెలంగాణ- సంతోష్ నగర్

మలక్‌పేట నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. నియోజకవర్గం ఓల్డ్ మలక్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ ఎండి సైఫుద్దీన్ షఫీ, స్థానిక నాయకులు, కార్యకర్తలు, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిసర ప్రాంతాల్లో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని సీసీ రోడ్డు, డ్రైనేజీ, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని స్థానికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మలక్ పేట నియోజకవర్గం కార్పొరేటర్లు , సీనియర్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తమ భూమిని ఆక్రమించొద్దంటూ ఫిర్యాదు



- మా భూములు గుంజుకుంటే చావే శరణ్యం : బాధితులు

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

తమ పొలాల్లో మట్టికట్టను ఏర్పాటు చేసి నీటిని నింపి కుంట / చెరువులుగా సృష్టించి.. చేప పిల్లలు వేసి అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ రవీందర్ దత్తుకు బాధితులు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు గ్యార లక్ష్మయ్య, చెంచల సురేష్, సుర్వి మైసయ్య, గ్యార భిక్షపతి, జగన్, నెల్లూరి బలరాం, నెల్లూరి ప్రభాకర్, నెల్లూరి ధనంజయ్, నెల్లూరి కుమార్, నెల్లూరి వెంకటేష్, నెల్లూరి శంకరయ్య, నెల్లూరి రాములు, నెల్లూరి భిక్షపతి, నారం రాజేష్ నారం శ్రీనివాస్‌లు మాట్లాడారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలం, గౌరెల్లి గ్రామ రెవెన్యూ సర్వే నెం.223 లో 7.05 ఎకరాల పట్టా భూమి ఉందన్నారు. అందులో కొందరు దౌర్జన్యంగా మట్టితో కట్టలు కట్టి, నీటిని నింపి చేప పిల్లలు వేస్తుండడంతో మేము నాగోల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వెంటనే స్పందించిన పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని పరిస్థితులను సమీక్షిస్తుండగా గ్రామానికి చెందిన కొందరు పలుకుబడి కల్గిన నాయకులు పోలీసులను అక్కడనుంచి పంపించారని ఆరోపించారు. తమ భూములకు సంబంధించిన కాస్రా, చేసాల, ఆర్ ఓ ఆర్, పహనీలు, తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన పాస్ బుక్కులు, రైతుబంధు వివరాలు, గతంలో ఫిషర్ డిపార్ట్ మెంట్, హెచ్ఎండీఏ, ఆర్డిఓ, ఎంఆర్ఓకి ఇచ్చిన ఫిర్యాదు ప్రతులను తహసీల్దార్ కు అందజేసినట్లు తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం కొందరు మాపై ఉసిగొలిపి మా భూములను ఆక్రమించుకోవడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. గతంలోని ఎమ్మార్వో, ఆర్డీవో, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇట్టి భూమికి హైకోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ కూడా ఉందని తెలిపారు. కుమ్మర, గౌడ, మాదిగ కులాలకు చెందిన మా భూమిని అన్యాక్రాంతం చేయడానికి కుట్ర జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ- బడంగ్ పేట్

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నూతన కార్యాలయం నిర్మాణ పనులను డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. నూతన కార్యాలయ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొని రావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సుమన్ రావు, ఏఈఈ వినీల్ గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భిక్షాటనతో మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన



నవతెలంగాణ-హయత్ నగర్

మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం హయత్ నగర్‌లో భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు ఏర్పుల నర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పదించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, కనకయ్య, మధ్యాహ్న భోజన కార్మికులు, మం డల అధ్యక్ష కార్యదర్శులు రమాదేవి నవనీత, అలివేల, సాలమ్మ ల, లక్ష్మి స్వరూప, కలమ్మ, మన్నెమ్మ మంజుల, రాములమ్మ పాల్గొన్నారు.

'ఉద్యమకారుల సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి'



నవతెలంగాణ - వనస్థలిపురం

ఉద్యమ కారుల కోసం తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామ్‌నర్సింహా గౌడ్ సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. చింతలకుంట సమీపంలోని శ్రీ నిలయం ఫంక్షన్ హాల్లో తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలం3గాణ వెంకన్న అధ్యక్షతన మంగళవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ కారుల సంక్షేమం కోసం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రాధాన్యత అంశాలను చేర్చాలని కోరారు. ఎల్బీనగర్, మహేశ్వరం ఇబ్రహీంపట్నం, పాత మలక్ పేట నియోజకవర్గం మలిదశ ఉద్యమ కారుల సంక్షేమం కోసం స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలన్నారు. ఉద్యమకారులకు సంక్షేమ పథకాలలో అర్హులైన వారికి అవకాశం కల్పించాలని తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ వెంకన్న కోరారు. ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులు, పింఛన్లు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూంలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి రాష్ట్ర కన్వీనర్ బీరెల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఉద్యమకారుల పట్ల సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ ఉద్యమ నాయకులు అడాల యాదయ్య, బీఆర్ఎస్ హయత్ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు కొసనం వెంకటరెడ్డి రాజ సుధామ మోహన్ వెంకటచారి, యుగంధర్ శర్మ, యాదగిరి ముదిరాజ్, వేదభవానీ, గిరీష్ గౌడ్, సాయి కుమార్, సూర్య వంశీ, కృష్ణ గుప్త తదితరులు పాల్గొన్నారు.

'ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి'



నవతెలంగాణ - ధూల్ పేట్

ఆశా వర్కర్లకు పారితోషికంతో కూడిన ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని సీఐటీయూ సౌత్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం మీనా, ఎం శ్రావణ్ కుమార్‌లు డిమాండ్ చేశారు. 9వ రోజు ఆశా వర్కర్ల నిరవధిక సమ్మెలో భాగంగా సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా ఆధ్వర్యంలో దారుసలాంలో మంగళవారం చార్మినార్, బహాదూర్ పుర, కార్వాన్, మలక్ పేట్, యాకత్ పుర, చాంద్రాయణ గుట్ట, నాంపల్లి నియోజక వర్గాల ఎంఐఎం ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషకాలను రూ.18వేలకు పెంచి, ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలన్నారు. ఇంకా పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఆశాలకు హెల్త్ కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలన్నింటినీ వర్తింప చేయాలన్నారు. ఆశాలందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లలో మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు. అదేవిధంగా తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా సీనియర్ నాయకులు జి. విఠల్, సాయి, కార్యదర్శి ఎస్ కిషన్, బి రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
బుధవారం | అక్టోబర్ 04, 2023 | www.navatelangana.com



మల్కాజిగిరి కాంగ్రెస్ నేతల మూకుమ్మడి రాజీనామాలు కొనసాగుతున్నాయి. నందికంటి శ్రీధర్ పార్టీని విడనాడటంతో మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు డివిజన్ల నాయకులు మూకుమ్మడి రాజీనామాలు చెశారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ సూర్యప్రకాష్, మల్కాజిగిరి,మౌలాలి, వినాయక నగర డివిజన్‌ల అధ్యక్షులు గద్వాల వంశీ ముదిరాజ్, వి.శ్రీనివాస్ గౌడ్, ఉసికె సంతోష్ కుమార్‌లతో పాటు మీడియా సెల్ కన్వీనర్ గుత్తి రాంచందర్, మల్కాజిగిరి మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ అలి, శ్రీనివాస్ యాదవ్ ప్రధాన కార్యదర్శి, లీగల్ అడ్వైజర్ బాలరాజ్, కేశెట్టి రాములు, విట్టల్ ముదిరాజ్, సిలుముల కిరణ్ కుమార్, నరసింహ గౌడ్, బాలకష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేణుగోపాల్, జాయింట్ సెక్రటరీ ఉదయ్ బాబు,ఏళ్ళం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెబ్బ వాసు, చిట్యాల ఉపాధ్యక్షులు, అజయ్, రేవంత్ నాయుడు, ఎన్ఎస్‌యూఐ నాయకులు సాయి , సాయి రాం, అక్తర్, జోయబ్, రాంపల్లి రాంపల్లి చరణ్ గౌడ్, ఆకాష్, నాగరాజ్ గౌడ్, మహమ్మద్ షరీఫ్, 140 డివిజన్ మహిళా అధ్యక్షురాలు నవనీత, మైనార్టీ వైస్ చైర్మన్ షహీన్ సుల్తానా, విజయలక్ష్మీ, శివమ్మ, కాంగ్రెస్ శ్రేణులు వారి రాజీనామా పత్రాలను పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి అందజేయనున్నారు.

నవతెలంగాణ-మల్కాజిగిరి

మాగ్నిఫ్లెక్స్ ఇండియా ఎక్స్‌క్లూజివ్ డీలర్‌షిప్ స్టోర్ ప్రారంభం



నవతెలంగాణ-బంజారాహిల్స్

నగరంలోని పేరు పొందిన హిల్స్ ప్రాంతాల్లో మాగ్నిఫ్లెక్స్ ఇండియా ఎక్స్‌క్లూజివ్ డీలర్‌షిప్ స్టోర్‌ను ప్రారంభించినట్టు ఎండీ ఆనంద్ నిచాని తెలిపారు. హైదరాబాద్ నగరంతో పాటు దేశంలోని మెట్రో సిటీలు అలాగే తెలుగు రాష్ట్రాలలో విజయవాడ, విశాఖపట్నం, భీమవరం, బెంగళూరు,ముంబై, ఢిల్లీ, పుణె, అహ్మదాబాద్,చెన్నై,రాజ్‌కోట్, కోయంబత్తూర్, జైపూర్,నాసిక్, కొల్హాపూర్, మంగళూరు, ఉడిపి, శివమొగ్గ, రాయ్‌పూర్ అంతటా 6 ప్రత్యేక ఫ్రాంచైజీ స్టోర్‌లు, డీలర్ టై-అప్‌ల నెట్‌వర్క్ తో ఇప్పటికే మార్కెట్‌లో బలమైన పట్టును సాధించడంతోపాటు 2023-24 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దేశంలోని దక్షిణదిలో మరిన్ని పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

'ఆశిష్ మిశ్రాపై కేసు నమోదు కాకపోవడం విడ్డూరం'

- మంత్రి అజయ్ మిశ్రాను బర్తరఫ్ చేయకపోవడం దురదృష్టకరం
- కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి
- పలు కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో నారాయణగూడ ఫ్లైఓవర్ వద్ద నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రైతులను పొట్టన పెట్టుకున్న కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా తనయుడు ఆశిష్ మిశ్రాపై నేటి వరకు పోలీస్ కేసు పెట్టకుండా కాలయాపన చేయడం విడ్డూరంగా ఉందని పలు కార్మిక, రైతు సంఘాల నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.కేంద్ర కార్మిక, రైతు సంఘాల జాతీయ సదస్సులో తీసుకున్న పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు వెల్లువెత్తాయి.ఇందులో భాగంగా మంగళవారం నారాయణగూడ ఫ్లైఓవర్ వద్ద పలు కార్మిక, రైతు సంఘాల నేతలు అక్టోబర్ 3ను "బ్లాక్ డే"గా ప్రకటించి నల్ల జెండాలతో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, కార్యదర్శులు వెంకటేష్, రమ మాట్లాడుతూ రైతు పోరాటంలో పాల్గొంటున్న రైతులపై కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా తనయుడు ఆశిష్ మిశ్రా ట్రాక్టర్ ను ఆందోళనకారులపైకి తీసుకెళ్ళి నలుగురు రైతు నాయకులను పొట్టన పెట్టుకున్నదే కాక ఒక జర్నలిస్టు ఈ ప్రమాదంలో హత్యగావించబడినట్లు ఆరోపించారు.అ జయ్ మిశ్రా తనయుడు ఆశీష్ మిశ్రాను నేటి వరకు కేంద్ర ప్రభుత్వం పోలీసు కేసు పెట్టకుండా కాలయాపన చేయటం దీనికి సహకరించిన మంత్రి అజయ్ మిశ్రాను భర్తరఫ్ చేయకపోవటం దురదృష్టకరమన్నారు. అజయ్ మిశ్రాను మంత్రి వర్గం నుంచి తొలగించి అతని కొడుకుపై హత్యానేరం కింద కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకమే కాకుండా కార్మిక వర్గం అనేక పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సమూలంగా మార్చేసి కార్పొరేట్లకు, పెట్టుబడుదారులకు లాభం కలిగేలా కేంద్ర ప్రభుత్వం తన విధానాలను కొనసాగించడాన్ని తీవ్రంగా ఖండించారు.ప్రభుత్వం వెంటనే రద్దు చేసిన చట్టాలను పునరుద్ధరించి అమలు చేయాలని, 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించి 4 కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలాజ్, ఉపాధ్యక్షులు పి.ప్రేం పావని, రాష్ట్ర కార్యదర్శులు బి.వెంకటేశం, టేకుమల్ల సమ్మయ్య, ఎన్.కరుణ కుమారి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కమతం యాదగిరి, ఐఎన్ టియుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్రశేఖర్, కార్యదర్శి విజయ్ కుమార్, ఐఎఫ్ టియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం, రైతు సంఘాల సంయుక్త మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ, కార్యదర్శి సాగర్, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

'గమ్యం దూరమైన పయనాన్ని ఆపొద్దు
మార్గము కష్టమైనా ప్రయత్నాన్ని ఆపొద్దు'

'మార్పు మనం అనుకున్నంత తేలికైతే కాదు
అలా అని అసాధ్యం కూడా కాదు'

IN THE COURT OF CHIEF JUDGE - CUM- MACT, CITY CIVIL COURTS.
At: Chatta Bazar, Hyderabad
MVOP No. 474 of 2023

BETWEEN:-
Surajpal.N.,
.....Petitioner / s.
AND:
Associated Roadways Pvt. Limited, & Anothers.
.....Respondent / s.

To,
Associated Roadways Pvt. Limited, Rep.By:Ajay Bansal, Age:Major,Occ:Business, R/o:Plot No:19, Block No:18, Auto Nagar, Hayathnagar, Ranga Reddy-501505

Take this Notice that the petitioner herein has filed the above M.V.O.P. against you and another respondent by claiming compensation before the above mentioned Court. Hence the above M.V.O.P. is posted for your appearance and counter. If you fail to appear before the above mentioned Court on **02-11-2023 by 10.30 a.m.,** the matter will be decided in your absence.

(By Order of the Court)
PUTTA THIRUPATHI REDDY
(AP/52/1996) MA (Eco), LLM(Con)
ADVOCATE
Flat No:1, Ravi Residency Apartment, H.No:13-4-48/F/1, Opp:Central Bank of India, left side to Rajadhani Theater, Vikas Nagar, Dilsukh Nagar, Hydrabad (Town & Dist.) Telangana (State), PIN:500060.
Phone: 9440687160. Mail id: putta.thirupathireddy@gmail.com

IN THE COURT OF HON'BLE IX ADDL.DISTRICT JUDGE RANGAREDDY DISTRICT COURT AT: LB.NAGAR
IA No.483 of 2022
IN
O.S.No. 749 OF 2022

Between:-
Smt.Neeli yadamma and another
....Plaintiffs
And
Manne kistaiah and others
....Defendants

To,
10. Sri Prasad Gopisetti, S/o. G. Nageshwar Rao, a/a : 31 years, 0cc: Software Engiener, R/o. Flat No. 402, Plot No.111, Sai Teja Residency, Puppalaguda, Manikonda, Hyderabad.
(Respondent No.10)
56. Sri Prasad Gopisetti, Vo. G. Nageshwar Rao, a/a 38 years, Occ: Software Engineer, R/o. Fiat No. 402, P1ot No. 111, Sal Teja Residency, Puppalaguda, Manikonda, Hyderabad.
(Respondent No.56)

Whereas, Smt.Neeli yadamma and another have instituted the above suit for partition and separate possession and the above case is posted on **19-10-2023** at about 10-30 Am, You are hereby wanted to appear in this court in person or by a pleader duly instructed on the 19th day of the October 2023 at 10-30 AM in the forenoon to show cause of against the application, failing which the said case will he heard and determined ex-parte

(BY THE ORDER OF THE HON' BLE COURT)
K.CHANDRA MOULY
Advocate
Shop No.,13, 1st floor, Vijaya Raghava Chambers, Chanda nagar, Hyderabad,50
Mobile No 8897834274

IN THE COURT OF HON'BLE IX ADDL.DISTRICT JUDGE RANGAREDDY DISTRICT COURT AT: LB.NAGAR
O.S.No. 749 OF 2022

Between:-
Smt.Neeli yadamma and another
...Plaintiffs
And
Manne kistaiah and others
...Defendants

To
1 O.Sri Prasad Gopisetti, S/o. G. Nageshwar Rao, a/a : 31 years, 0cc: Software Engiener, R/o. Flat No. 402, Plot No.111, Sai Teja Residency, Puppalaguda, Manikonda, Hyderabad.
(Defendant No.10)
56.Sri Prasad Gopisetti, 5/0. G. Nageshwar Rao, a/a : 38 years, 0cc: Software Engineer, R/o. Flat No. 402, Plot No. 111, Sai Teja Residency, Puppalaguda, Manikonda, Hyderabad
(Defendant No.56)

Whereas, Smt.Neeii yadamma and another have instituted the above suit for partition and separate possession and the above case is posted on 19-10-2023 at about 10-30 Am, You are hereby wanted to appear in this court in person or by a pleader duly instructed on the **19th day of the October 2023 at 10-30 AM** in the forenoon to show cause of again the application, failing which the said case will he heard and determined ex-parte

(BY THE ORDER OF THE HON' BLE COURT)
K.CHANDRA MOULY
Advocate
Shop No.,13, 1st floor, Vijaya Raghava Chambers, Chanda nagar, Hyderabad,50
Mobile No 8897834274

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT. HYDERABAD
O.S No. 3400 OF 2023

Between:-
Mrs. N. Nirmala
....Plaintiff
And
1. M/s. The Thickshake Studio & Bytes Rep by Its Prop. Mr. Vikram Kumar
2. Mohammed Ibrahim Ali Quraishi
.....Defendants

NOTICE

To
M/s. The Thickshake Studio & Bytes Rep by Its Prop. Mr. Vikram Kumar, S/o. Satish Kumar, aged about 29 years, Occ: Business, R/o. H. No. 3-3-71/2, Behind Reliance Digital, Kachiguda Station Road, Hyderabad-500 027.

Take notice that my client Mrs. N. Nirmala has filed the above Suit for Eviction and Recovery of Rental Arrears against you in General and the above case is posted on 17.10.2023, if you have any objection/Counter may appear on **17.10.2023 at 10.30 am** before the Hon'ble IX Junior Civil Judge City Civil Court at Hyderabad with material evidence by person or through counsel, else the matter will be decided on merits.

(BY THE ORDER OF THE COURT)
M/s. CHANDRASEN LAW OFFICES
Advocates
3-6-305/8, 1st Floor, Avanthinagar, Basheerbagh, Hyderabad-29 Cell: 9000111106

IN THE COURT OF 26 th ADDL.CHIFF JUDGE -CUM-MACT, CITY CIVIL COURTS.
At: Chatta Bazar, Hyderabad.
MVOP No. 40 of 2020

BETWEEN:
Ram Gopal.P.,
.....Petitioner / s.
AND:
Sri Balaji Gas Agencies, & Anothers.
.....Respondent / s.

To,
Sri Balaji Gas Agencies, Rep.By:Nagesh Kumar.G., Age:Major,Occ:Business, R/o:302, Pratibha Apts, Mallapur, Nacharam, Uppal, Hyderabad

Take this Notice that the petitioner herein has filed the above M.V.O.P. against you and another respondent by claiming compensation before the above mentioned Court. Hence the above M.V.O.P. is posted for your appearance and counter. If you fail to appear before the above mentioned Court on **19-10-2023 by 10.30 a.m.,** the matter will be decided in your absence.

(By Order of the Court)
PUTTA THIRUPATHI REDDY
(AP/52/1996) MA (Eco), LLM(Con)
ADVOCATE
Flat No:1, Ravi Residency Apartment, H.No:13-4-48/F/1, Opp:Central Bank of India, left side to Rajadhani Theater, Vikas Nagar, Dilsukh Nagar, Hydrabad (Town & Dist.) Telangana (State), PIN:500060.
Phone: 9440687160. Mail id: putta.thirupathireddy@gmail.com

మహారాజశ్రీ IIIవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, సంగారెడ్డి నందు
O.S. No. 889 OF 2021
BETWEEN:
శ్రీ మతి యల్. ప్రవీత్ ... వాది
మరియు
M/s మంజీరా అగ్రికల్చరల్‌పార్క్స్ & ఇతరులు
...ప్రతివాదులు

1. M/s విల్లామరి ఎడ్యుకేషనల్ సొసైటి రిజిష్టర్ నెం. 2599 OF 1999, దీని అధ్యక్ష ప్రతినిధి. Dr. ఫిలోమిన్ Y, D/o Late శ్రీ ఇన్నారెడ్డి, R/o H.No. 6-3-1089, సోమాజిగూడ, రాజ్‌భవన్ రోడ్, హైదరాబాద్, 2. చదలవాడ శ్రీనివాస్ S/o Late Ch. లక్ష్మయ్య R/o ఫ్లాట్ నెం. 72, ప్రశాంత్ నగర్, జూబ్లిహిల్స్, హైదరాబాద్, 3. శ్రీమతి చదలవాడ పద్మావతి W/o శ్రీనివాసరావు ప్లాట్ నెం. 174, రోడ్ నెం 72 ప్రశాంత్ నగర్, జూబ్లిహిల్స్ హైదరాబదర్ 4. చదలవాడ రాజేష్ S/o శ్రీనివాస్ రావు, ప్లాట్ నెం. 174, రోడ్ నెం. 72, ప్రశాంత్ నగర్ జూబి హిల్స్, హైదరాబాద్. 5. చదలవాడ కిరణ్ S/o చదలవాడ తిరుపతిరావు, R/o 97/A, రోడ్ నెం. 14 జూబ్లిహిల్స్, హైదరాబాద్. 6. యస్. కుమారి D/o చార్లెస్ జె, R/o H.No. 1-42-9/1/2, శారద కాలని వనస్థలిపురం, హైదరాబాద్ - 61 7. శ్రీ కొట్టాల మోహన్ రెడ్డి S/o కొట్టాల రామలింగారెడ్డి, R/o H.No. 3-1-63, రామ్‌శంకర్ నగర్, రామంతాపూర్ హైదరాబాద్ 8. జాగృతి కన్‌స్ట్రక్షన్స్, ప్రతినిధి విరన్నగారి గౌతమ్ రెడ్డి, H.No. 1-88/2, జెమ్ స్కెర్, III ఫ్లోర&, HDFC పైన, మదాపూర& - 81 9. M/s ప్రీణీత్ ప్రాజెక్టు, ప్రతినిధి, శ్రీ పి. రామాంజనేయ రాజు S/o Late సూర్యనారాయణరాజు, R/o H.No. 21, లక్ష్మి గాయత్రి ఎన్ క్లేవ్, సమతనగర్ MNR - పిజికళాశాల దగ్గర, కూకట్ పల్లి, హైదరాబాద్ - 72

పై కేసు మీ హజరు కొరకై తేది 20/10/2023 న, ఉదయం 10-30 లకు కోర్టు నందు వాయిదా కలదు. మీరు హజరు కానీ యెడల మీకువ్యతిరుకముగా తీర్పు చేయబడును

// కోర్టు ఆదేశానుసారం //
పి. జైపాల్ రెడ్డి . అడ్వకేట్,
సంగారెడ్డి. సెల్: 9440003620

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI. G. STHITA PRAJNA, MBA, LL.M., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST.
DISPUTE .NO: 818 OF 2022

BETWEEN:
M/S. MOKSHAPRADA CHITS PVT. LTD., Gayatrinagar, a company registered under the Companies Act. 1956, having its registered Office at H.No. 9-90/D, 9-6, Plot No. 2 (North), Above Canara Bank, Gayathri Nagar X Roads, Jillelaguda, Saroornagar, Ranga Reddy Dist., Telangana State-500097., rep by its Authorised Signatory.
.....DISPUTANT
VERSUS
Laxmi Reddy Ganta, S/o. Veera Reddy Ganta, aged 56 years, R/o. H.No. 6-5-74, Kattedan, Babul Reddy Nagar, Rajendranagar, Ranga Reddy District.
...Sole OPPONENT

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.6,58,820-00 the same is posted to Date: 17-10-2023 for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, at 12-00 PM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate (2241/2000) 9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSH NAGAR, HYDERBAD-59.
98488 72146
COUNSEL FOR THE DISPUTANT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI. G. STHITA PRAJNA, MBA, LL.M., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST.
DISPUTE .NO: 165 OF 2021

BETWEEN:
M/S. MOKSHAPRADA CHITS PVT. LTD., Gayatrinagar, a company registered under the Companies Act. 1956, having its registered Office at H.No. 9-90/D, 9-6, Plot No. 2 (North), Above Canara Bank, Gayathri Nagar X Roads, Jillelaguda, Saroornagar, Ranga Reddy Dist., Telangana State-500097., rep by its Authorised Signatory.
.....DISPUTANT
VERSUS
1. **K. S. Geetha Priyanka**, W/o. Venkatesh, aged 29 years, R/o. H.No. 2-2-273/11, Shanthi Nagar, Thandur, Vikarabad Dist.
2. **G. Venkat Reddy**, S/o. Basi Reddy, aged 47 years, Occ: School Asst Teacher, Emp No. 1438466, 0/o. ZPHS School, Bennur, Yalal Mandal, Vikarabad Dist., R/o. H.No. 1-9, Raghapur, Yalal Mandal, Ranga Reddy Dist.
3. **K. S. Venkatesh**, S/o. Raju, aged 40 years, R/o. H.No. 2-2-273/11, Shanthi Nagar, Thandur, Vikarabad Dist., Occ: Business, H. No. 8-6-992/28-1, Christian Colony, Hastinapuram, Hyderabad.
.....OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 4,13,350-00 the same is posted to Date: 17-10-2023 for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, at 12-00 PM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate (2241/2000) 9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSH NAGAR, HYDERBAD-59.
98488 72146
COUNSEL FOR THE DISPUTANT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI. G. STHITA PRAJNA, MBA, LL.M., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST.
DISPUTE .NO: 817 OF 2021

BETWEEN:
M/S. MOKSHAPRADA CHITS PVT. LTD., Gayatrinagar, a company registered under the Companies Act. 1956, having its registered Office at H.No. 9-90/D, 9-6, Plot No. 2 (North), Above Canara Bank, Gayathri Nagar X Roads, Jillelaguda, Saroornagar, Ranga Reddy Dist., Telangana State-500097., rep by its Authorised Signatory.
.....DISPUTANT
VERSUS
1. **Vijaya Bandharapu**, W/o. B. Gangadhar Goud, aged 48 years, R/o. H.No. B-767, Near NGO's Bus Stop, NGO's Colony, Vanasthalipuram, Hyderabad-500070.
2. **Gosula Mounish Kumar**, S/o. G. Venkataiah, aged 27 years, R/o. H.No. 4-9-299, RTC Supervisers Colony, Hayathnagar, Ranga Reddy Dist-501505., Occ: Programmer Analyst, Emp No. 528971, 0/o. Cognizant Technology Solutions India Pvt. Ltd., Plot No 129 to 132, 1 & 2nd Floor, Block 1, DLF Building, Gachibowli, Hyderabad — 500032.
3. **Srinivas Rao Kancham**, S/o. Bullaiah, aged 53 years, R/o. H.No. 5-79, CPS Road, Madhira, Kammam Dist-507203., Occ: Driver, Staff No.326347, 0/o. TSRTC Madhira Depot, Madhira, Kammam Dist-507203.
...OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 1,30,500-00 the same is posted to Date: 17-10-2023 for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, at 12-00 PM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate (2241/2000) 9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSH NAGAR, HYDERBAD-59.
98488 72146
COUNSEL FOR THE DISPUTANT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI. G. STHITA PRAJNA, MBA, LL.M., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST.
DISPUTE .NO: 829 OF 2022

BETWEEN:
M/S. MOKSHAPRADA CHITS PVT. LTD., B.N.REDDY NAGAR, a company registered under the Companies Act. 1956, having its registered Office at H.No. 9-90/D, 9-6, Plot No. 2 (North), Above Canara Bank, Gayathri Nagar X Roads, Jillelaguda, Saroornagar, Ranga Reddy Dist., Telangana State-500097., rep by its Authorised Signatory.
.....DISPUTANT
VERSUS
1. **Chiranjeevi Kongara**, S/o. Satyam Kongara, aged 38 years, R/o. H.No. 8-7-73, Plot No.01, Beside Community Hall, Hastinapuram Central, Hyderabad-500070.,
2. **Ravi Kiran Gutta**, S/o. Narendra Prasad Gutta, aged 40 years, R/o. Road No.9D, Hariharapuram, B.N. Reddy Nagar, Hyderabad-500070., Occ: Dy. Manager, Emp No. 114400, 0/0. Heritage Foods Ltd., IT Dept, # 6-3-541/C, Panjagutta, Hyderabad-500082.
3. **Shiva Kumar Pagidimarri**, S/o. P. Sathaiah, aged 38 years, R/o. H.No. 8-5-10/B, Teacher's Colony, Mahaboobnagar-509001., Occ: Senior Asst, Emp ID No. 1924242, 0/o. Asst. Director, Govt. General Hospital, Mahaboobnagar-509001.
4. **Vijay Reddy Yem Reddy**, S/o. Madhava Reddy Yemi Reddy, aged 46 years, R/o. H. No.2-44, Sharada Nagar, Kondamallepally, Chinna Adisarlapally, Nalgonda Dist-508243.,Occ: Business, M/s. Shalini Medical Hall., Plot No. 42, Road No.4, Pindi Narayan Reddy Colony, Phase-II, Hastinapuram, Hyderabad-500079.
...OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.5,12,992-00 the same is posted to Date: 17-10-2023 for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, at 12-00 PM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate (2241/2000) 9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSH NAGAR, HYDERBAD-59.
98488 72146
COUNSEL FOR THE DISPUTANT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI. G. STHITA PRAJNA, MBA, LL.M., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST.
DISPUTE .NO: 816 OF 2021

BETWEEN:
M/S. MOKSHAPRADA CHITS PVT. LTD., Gayatrinagar, a company registered under the Companies Act. 1956, having its registered Office at H.No. 9-90/D, 9-6, Plot No. 2 (North), Above Canara Bank, Gayathri Nagar X Roads, Jillelaguda, Saroornagar, Ranga Reddy Dist., Telangana State-500097., rep by its Authorised Signatory.
.....DISPUTANT
VERSUS
ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఈ నెల 6 నుంచి అల్పాహారం అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయలని అధికారులను జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆదేశించారు. సీఎం కేసీఆర్ సూచనల మేరకు తెలంగాణలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంతోపాటు అల్పాహార పథకం అమలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్, జోనల్ కమిషనర్‌లతో సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి నియోజకవర్గం నుండి ఒక పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారుల సహకారంతో ఎంపిక చేసి అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించాలని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవలని తెలిపారు. అక్షయ పాత్ర ట్రస్ట్, ఇతర ట్రస్ట్‌లతో ద్వారా భాగస్వామ్యం కావాలన్నారు. ముషీరాబాద్, అంబర్ పేట్, సికింద్రాబాద్, సనత్ నగర్, బేగంపేట్, లాలాగూడ, బన్సిలాల్ పేట్, బోయిగూడ, వెస్ట్ మారేడ్ పల్లి, కంటోన్మెంట్, కవాడిగూడ, వెంగళరావు నగర్, వెస్ట్ బోయిన్ పల్లి తదితర ప్రాంతాలలోని స్కూళ్లను ఎంపిక చేయాలని కమిషనర్ అధికారులను కోరారు.

15 నుంచి 24 వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ- వనస్థలిపురం

ఆధ్యాత్మిక చింతనలో భారతదేశం ప్రపంచంలోనే ప్రత్యేక స్థానం సాధించుకుందని వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి అన్నారు. వనస్థలిపురంలోని శ్రీ శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈనెల 15 నుంచి 24 వరకు నిర్వహించనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాల బ్రోచర్‌ను మంగళవారం పాలకమండలి సభ్యులతో సీఐ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడా లేని దేవాలయాలు వనస్థలిపురంలో 71 ఉన్నాయని చెప్పారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని సీఐ భరోసా ఇచ్చారు. ఈ బ్రోచర్ ఆవిష్కరణలో దేవస్థానం గౌరవ చైర్మన్ కే లక్ష్మయ్య, జనరల్ సెక్రెటరీ పి సత్యనారాయణ, వైస్ చైర్మన్ ఆర్ జగదీష్ కుమార్, కోశాధికారి కె శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ పి శ్యామల, సహాయ కోశాధికారి జె రామలక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కే సాంబశివరావు, సభ్యులు వెంకటేశ్వరరావు, టీవీ రమేష్ బాబు, పి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన శక్తి రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా నందు నాయక్



నవతెలంగాణ - చైతన్యపురి

గిరిజన శక్తి రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా నందు నాయక్ నియామకం అయ్యారు. ఈ మేరకు గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్ చేతుల మీదగా మంగళవారం నియామక పత్రం అందుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన శక్తి అనేది ఎక్కడ అన్యాయం జరిగినా అక్కడ ముందుంటుందని అన్నారు. ఒక భావన తోటి గిరిజన శక్తి ఏర్పడిందని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షుడు బాసు నాయక్ , ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షుడు నవీన్ నాయక్ బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. వివిధ సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్‌ఎస్ స్కూల్‌ను సందర్శించిన సీఐ



నవతెలంగాణ - వనస్థలిపురం

తన విధుల్లో భాగంగా మంగళవారం వనస్థలిపురంలోని జడ్పీహెచ్‌ఎస్ స్కూల్‌ను సీఐ జలంధర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్టుపై క్లాస్ తీసుకున్నారు. తర్వాత రాబోయే పరీక్షలకు ఎలా సంసిద్ధమవ్వాలో విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం స్కూల్లోని సీసీటీవీ కెమెరాల ఏర్పాటును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు దుర్గా లతా, నక్క శ్రీనువాసు యాదవ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన



నవతెలంగాణ - తుర్కయంజాల్

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో చర్చించకుండా ఏక పక్షంగా కేవలం 5% మధ్యంతర భృతి ప్రకటించటాన్ని నిరసిస్తూ జడ్పీహెచ్ఎస్ తుర్కయంజాల్ పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీయస్‌యూటీయఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఈ గాలయ్య మాట్లాడుతూ పెండింగ్ డీఏలు, పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే భిక్షమయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకరయ్య, ఉపాధ్యాయ బృందం ఏం కొండల్ రెడ్డి, ఏ శైలజ, కే రాధిక, పి ప్రభావతి, నరసింహ, టి నరసింహ, కళ, మంగ, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మంత్రి సహకారంతోనే శరవేగంగా అభివృద్ధి పనులు'



నవతెలంగాణ- బడంగ్ పేట్

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి సహకారం తోనే అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని కార్పొరేటర్, ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ అన్నారు. మంగళ వారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సి పల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న గాంధీనగర్ చౌరస్తా నుండి 9హిల్స్ కాలనీ, జర్నలిస్ట్ కాలనీ, శ్రీమారుతి నగర్ కాలనీ, సప్తగిరి ఎన్ క్లేవ్ కాలనీల్లోని సీసీ రోడ్డు, శ్రీనిలయ కాలనీ, లిబ్రా ఎన్ క్లెవ్ కాలనీ, జనప్రియ విల్లాస్ కాలనీ, ఆర్.ఎం.ఆర్ కాలనీ, వసంత్ విహార్ ఫేస్-2 కాలనీ, చంద్ర విహార్ కాలనీ, వివిధ కాలనీల్లో చేపట్టిన యూడీజీ, సీసీ, బీటీ రోడ్ల నిర్మాణ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ పరిధిలో సుమారుగా 2.5 కోట్లతో శరవేగంతో అభివృద్ధి పనులు జరుగు తున్నాయని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న మంత్రి సబితమ్మను రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపిస్తామ ని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొట్టు వెంక టేష్, ఉపాధ్యక్షులు శ్రీ మారుతి నగర్ కాలనీ అధ్యక్షులు కర్ణకోట నరేష్, జనరల్ సెక్రెటరీ మొగిలి తిరుపతయ్య, మెరుగు వేణు, లిబ్రకాలనీ అధ్యక్షులు సత్యనారాయణ, మాధవీలత, బాబిత, పవన్ కుమార్, అరుణ్ గౌడ్ పాల్గొన్నారు.

'దశల వారీగా సమస్యలు పరిష్కరిస్తా'



నవతెలంగాణ- చైతన్యపురి

చైతన్యపురి డివిజన్‌లో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని కార్పొరేటర్ రంగా నరసింహ గుప్తా అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని ఫణిగిరి కాలనీ, ఇందిరానగర్, న్యూ దిల్ సుఖ్ నగర్‌లలో పర్యటించారు. తర్వాత కాలనీలకు నూతన రోడ్లు మంజూరైన సందర్భంగా కాలనీ వాసులతో లెవెల్స్ విషయంలో చర్చించారు. అనంతరం పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

మార్కెట్‌లో అనితా నాయక్ పర్యటన



నవతెలంగాణ-సంతోష్ నగర్


మలక్‌పేట్ నియోజక వర్గం వ్యవసాయ మార్కెట్ పరిధిలో అంతర్జాతీయ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంగోత్ అనితా నాయక్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ చిన్న చిన్న వాణిజ్య వ్యాపారస్తుల సముదాయంలో రైతుల మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. ప్రధాన రహదారులతో పాటు సీసీ రోడ్డు, డ్రైనేజీ మరమ్మతులు, అంతర్గత రహ దారులను సైతం ఆధునీకరిస్తామని తెలిపారు. అనంతరం స్థానిక వ్యాపార స్తులు.. వర్షాకాలం డ్రైనేజీ మురుగు పొంగిపొర్లుతుందని, దీంతో వాహన దారులకు, రాకపోకలకు ఇబ్బందిగా ఉందన్న విషయాన్ని చైర్ పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే వాటర్ వర్క్స్ అధికారులతో చర్చించి..సమస్య పరిష్కరిస్తామని కమిటీ చైర్ పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, వాణిజ్య వ్యాపారస్తులు పాల్గొన్నారు.

బిజినెస్

ఐపీఓ నిధుల సమీకరణలో మందగమనం

ప్రథమార్థంలో 26% క్షీణత

- ఇష్యూకు వచ్చిన 31 కంపెనీలు..



ముంబయి : భారత్‌లో ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ద్వారా సమీకరించే నిధులు మందగించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ కాలంలో 31 కంపెనీలు రూ.26,300 కోట్ల నిధులు సమీకరించాయి. 2022-23 ఇదే ప్రథమార్థం (హెచ్1)లో కేవలం 14 కంపెనీలు ఇష్యూకు రావడం ద్వారా రూ.35,456 కోట్ల కోట్ల నిధులను పొందాయి. 2022-23 హెచ్1లో లిస్టింగ్ తేది.. ముగింపు ధర ఆధారంగా సగటు లిస్టింగ్ లాభం 11.56 శాతంతో పోల్చితే గడిచిన హెచ్1లో 29.44 శాతానికి పెరగడం విశేషం. ప్రైమ్ డేటాబేస్ రిపోర్ట్ ప్రకారం.. గడిచిన ప్రథమార్థంలో ఐపిఒకు వచ్చిన భారత కంపెనీలు గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే నిధుల సమీకరణలో 26 శాతం పతనం చోటు చేసుకుంది. "గత ఆరు నెలల్లో బహుళ రంగాలకు చెందిన కంపెనీలు ఐపిఒ మార్కెట్‌కు వచ్చాయి. బ్యాంకింగ్, ఫైనాన్స్, బీమా (బీఎఫ్ఎస్ఐ) రంగానికి చెందిన కంపెనీలు కేవలం రూ. 1,525 కోట్ల నిధులను సమీకరించాయి. మొత్తం నిధుల్లో వీటి వాటా 6 శాతంగా ఉంది." అని ప్రైమ్ డేటాబేస్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రణవ్ హల్దియా పేర్కొన్నారు. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ సంస్థలు గతేడాది ఇదే కాలంలో సేకరించిన నిధులలో 61 శాతం వాటాను కలిగి ఉన్నాయి.

మెటాలో మరోసారి కోతలు

- ఉద్యోగుల్లో ఆందోళన

వాషింగ్టన్ : టెక్ దిగ్గజం మెటాలో మరోమారు ఉద్యోగుల తొలగింపులు ఉండొచ్చని రిపోర్టులు వస్తోన్నాయి. ఆర్థిక మాంద్యం ప్రభావంతో ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టా మాతృసంస్థ అయినా మెటా ఖర్చు తగ్గింపులో భాగంగా ఉద్యోగులపై వేటు వేయనుందని సమాచారం. మంగళవారం జరిగిన సంస్థ అంతర్గత సమావేశాల్లో ఉద్యోగుల తొలగింపు అంశంపై చర్చకు వచ్చిందని రిపోర్టులు వస్తున్నాయి. మెటాకు చెందిన 'ఫాస్ట్' యూనిట్‌లోని 600 సిబ్బందిని ఇంటికి పంపించనున్నారని సమాచారం. ఈ విషయమై వారికి ఒక్కటి, రెండు రోజుల్లో సమాచారం అందించనున్నారని తెలుస్తోంది. ఈ ఏడాది ప్రారంభంలోనూ దాదాపు 10 వేల మంది ఉద్యోగులను ఇంటికి పంపనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఏప్రిల్‌లో నాలుగు వేల మందిని ఇంటికి పంపిన మెటా.. మిగిలిన 6వేల మంది ఉద్యోగులకు మే నెల చివర్లో ఉద్వాసన పలికింది. తాజాగా మరోమారు వేటుకు సిద్ధం కావడంతో టెక్ ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

డయాబెటిస్ రోగులకు లూపిన్ మద్దతు

ముంబయి : ప్రముఖ ఔషధ ఉత్పత్తుల కంపెనీ లూపిన్ డయాబెటిస్ రోగులకు మద్దతును అందిస్తున్నట్లు తెలిపింది. పేషెంట్ సపోర్ట్ ప్రోగ్రాం 'హమ్‌రహి' పేరుతో మధుమేహం నిర్వహణలో నూతన శకానికి నాంది పలుకుతున్నట్లు పేర్కొంది. దేశంలో 7.7 కోట్ల మంది మధుమేహం భారిన పడ్డారని తెలిపింది. 2045 నాటికి ఇది 13.4 కోట్ల కేసులు నమోదవుతాయని అంచనా వేసింది. హమ్‌రహిలో ప్రోగ్రాంలో ఆరోగ్య సంరక్షణ నిపుణుల మార్గదర్శకత్వంలో వ్యక్తిగతీకరించిన (కస్టమైజ్డ్) డైట్ కౌన్సెలింగ్, మందుల సహాయం తదితర మద్దతును అందించనున్నట్లు పేర్కొంది. రోగులకు ఖచ్చితమైన ఇన్సులిన్ ఇంజెక్షన్, నైపుణ్యాలను అందించడం ద్వారా వారి రక్తంలో చక్కెర స్థాయిలను సమర్థవంతంగా నిర్వహించగలుగుతారని పేర్కొంది. ఇందుకోసం తమ టోల్‌ఫ్రీ నెంబర్, కస్టమర్ కేర్‌ను సంప్రదించవచ్చని లుపిన్ ప్రెసిడెంట్ ఇండియా రీజియన్ ఫార్ములేషన్స్ రాజీవ్ సిబల్ తెలిపారు.

7న మింత్రా బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్

న్యూఢిల్లీ : ఇ-కామర్స్ సంస్థ మింత్రా అక్టోబర్ 7 నుంచి బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది. నాల్గవ ఎడిషన్‌లో 6000 కన్నా ఎక్కువ బ్రాండ్‌లు 23 లక్షలకు పైగా ఉత్పత్తుల ఎంపికను అందిస్తున్నట్లు పేర్కొంది. ఈ దఫా పండగ కార్నివాల్ సమయంలో 80 లక్షల వినియోగదారులు కొనుగోళ్లు చేస్తారని అంచనా వేసింది. మెట్రోయేతర నగరాలలోని వినియోగదారుల కోసం పలు కీలక బ్రాండ్‌ల నుంచి 5 లక్షలకు పైగా కొత్త ఉత్పత్తులను జోడించినట్లు పేర్కొంది.

హైదరాబాద్‌లో ఆఫీసు స్పేస్‌కు డిమాండ్

నైట్ ఫ్రాంక్ రిపోర్ట్

హైదరాబాద్ : దేశంలోనే అత్యధిక కొత్తగా కట్టిన కార్యాలయాలను పూర్తి చేసిన నగరంగా హైదరాబాద్ నమోదయ్యిందని నైట్ ఫ్రాంక్ ఇండియా తెలిపింది. ప్రస్తుత ఏడాది సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికం (క్యూ3)లో నగరంలో 29 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ లావాదేవాలు జరిగాయని ఇండియా రియల్ ఎస్టేట్ క్యూ3-2023 రిపోర్ట్‌లో వెల్లడించింది. గడిచిన త్రైమాసికంలో 53 లక్షల ఆఫీసు స్పేస్ నిర్మాణం పూర్తయ్యిందని పేర్కొంది. దేశంలోని ఎనిమిది మార్కెట్‌లలో డెలివరీ చేయబడిన ఆఫీస్ స్పేస్‌లో 46శాతం హైదరాబాద్ వాటా ఉందన్నారు. సగటు లావాదేవీ అద్దె నెలకు చదరపు అడుగుకి రూ.65.3గా ఉందని పేర్కొంది.

కొత్త విక్రేతలకు మీషో అవకాశాలు

జీఎస్‌టీయేతర సదుపాయం

హైదరాబాద్ : ఇ-కామర్స్ వేదిక మీషో దేశంలోని లక్షలాది మంది కొత్త విక్రేతలకు విస్తృత అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది. ఆన్‌లైన్‌లో హద్దులు లేని అవకాశాలు అందించడానికి జీఎస్‌టీయేతర విక్రేతల కోసం ప్లాట్‌ఫామ్‌ను రూపొందిం చామని.. 2023 అక్టోబర్ 1 నుంచి విక్రయాలను ప్రారంభించుకోవచ్చని పేర్కొంది. ఇ-కామర్స్ సంస్థలు ఇటీవల జీఎస్‌టి కౌన్సిల్‌కు చేసిన వినతితో ఇప్పుడు రూ.40 లక్షల వరకు టర్నోవర్ కలిగిన సంస్థలు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపింది. 2027 నాటికి కోటి మంది అమ్మకందారులను డిజిటలైజ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మీషో తెలిపింది.

అల్పాహారం గా బాదంపప్పును తీసుకుంటే బరువు నిర్వహణకు తోడ్పడుతుంది..

నవతెలంగాణ-హైదరాబాద్ : బాదం, ఆహారం నాణ్యతను మెరుగుపరుస్తుందని మరియు బరువు నిర్వహణలో బాదములు సహాయపడతాయని శాస్త్రీయ ఆధారాలతో రెండు కొత్త అధ్యయనాలు వెల్లడించాయి. అధిక బరువు లేదా ఊబకాయం ఉన్న వ్యక్తులు తీసుకునే తక్కువ కేలరీల ఆహారంలో బాదం జోడించడం వల్ల బరువు తగ్గేందుకు కూడా అవకాశం వుంది. మొదటి అధ్యయనం, ఒబేసిటీ(Obesity)లో ప్రచురించబడింది. ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా దీనికి నిధులు సమకూర్చింది, 25-65 సంవత్సరాల వయస్సు గల 140 మంది ఆస్ట్రేలియన్లు అధిక బరువు లేదా ఊబకాయం సమస్య గురించి తొమ్మిది నెలల పాటు అధ్యయనం చేశారు. అధ్యయనం యొక్క మొదటి మూడు నెలల కాలంలో , అధ్యయనంలో పాల్గొన్న వారికి గింజలు లేని లేదా బాదం-సమృద్ధమైన ఆహారం అందించటం తో పాటుగా రోజువారీ కేలరీలను 30% తగ్గించారు. ఈ రెండురకాల డైట్ లలో అధ్యయనం లో పాల్గొన్న వారు సగటున 15 పౌండ్లు (7 కిలోలు) కోల్పోయారు మరియు తరువాతి ఆరు నెలల్లో దాదాపు 2 పౌండ్ల (సుమారు 1 కిలోలు) బరువు తగ్గడం కొనసాగించారు.

ఈడీకి సుప్రీంకోర్టు మొట్టికాయలు



న్యూఢిల్లీ: అరెస్టులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి సుప్రీంకోర్టు బుధవారం మొట్టికాయ లేసింది. కేసుల దర్యాప్తు సమయంలో ఈడీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడకూడదనీ, చట్ట ప్రకారం వ్యవహరించాలని హెచ్చరించింది. మనీలాండరింగ్ కేసులో గురుగ్రామ్ కంపెనీకి చెందిన రియల్టి గ్రూప్ ఎం3ఎం డైరెక్టర్లు బసంత్ బన్సాల్, పంకజ్ బన్సాల్‌ల అరెస్టులను మంగళవారం కొట్టివేసిన సుప్రీంకోర్టు ఈడీపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ తీర్పు బుధవారం నోట్ చేయబడింది.

తమ అరెస్టులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌లను పంజాబ్, హర్యానా హైకోర్టు కొట్టివేయడంతో .. వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జూన్ 14న బన్సాల్‌ను విచారణకు రావాల్సిందిగా సమన్లు జారీ చేశారని, అదే రోజు ఈడీ నమోదు చేసిన మరో కేసులో అరెస్ట చేశారని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈడీ ప్రతి చర్యా పాదర్శకంగా, ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని సుప్రీంకోర్టు పేర్కొంది. కానీ, ఈ కేసులో దర్యాప్తు సంస్థ తన అధికారాలను, విధులను అనుసరించడంలో విఫలమైందని వాస్తవాలు నిరూపించాయని పేర్కొంది. ఈడీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడకూడదని, చట్టబద్ధంగా వ్యవహరించాలని ఆదేశించింది. ప్రశ్నలకు నిందితులు సమాధానం ఇవ్వకపోవడంతో అరెస్టు చేయడం సరికాదని హెచ్చరించింది. మనీలాండ రింగ్ చట్టం కింద వారు నేరానికి పాల్పడ్డారని చెప్పేందుకు కచ్చితమైన ఆధారాలను సేకరించి అరెస్టు చేయాలి తప్ప సమన్లకు సరిగా స్పందించలేదని ఎవరినీ అరెస్టు చేయకూడదని పేర్కొంది. అరెస్టు సమయంలో అందుకు గల కారణాలను కూడా నిందితులకు లిఖితపూర్వకంగా అందించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈడి మాజీ ప్రత్యేక న్యాయమూర్తి సుధీర్ పర్మార్, అతని మేనల్లుడు రూప్ కుమార్ బన్సాల్ (రియల్టీ సంస్థలో మూడో భాగస్వామి) లంచం ఆరోపణ కేసులో బన్సాల్ సోదరులను ఈడి అరెస్ట్ చేసింది. దీంతో రూప్ కుమార్ బన్సాల్, బసంత్ బన్సాల్‌లపై సుధీర్ పర్మార్ అభిమానం చూపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం ఉందని ఈడి కోర్టుకు తెలిపింది.

స్పీకర్‌కు ఉద్వాసన

- అమెరికా చరిత్రలో తొలిసారి



న్యూయార్క్ : అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ కెవిన్ మెకార్థీని పదవి నుంచి దించేశారు. ఆయనకు వ్యతిరేకంగా రిపబ్లికన్ పార్టీ నేత మ్యాట్ గేజ్ అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చారు. దీనిపై ఓటింగ్ చేపట్టి మెకార్థీని తొలగించారు. ఇలా ఓ స్పీకర్‌ను బలవంతంగా పదవి నుంచి తొలగించడం అమెరికా చరిత్రలోనే తొలిసారి చోటుచేసుకుంది. సుదీర్ఘ ఓటింగ్ ప్రక్రియ తర్వాత ఈ ఏడాది జనవరిలోనే మెకార్థీ స్పీకర్ పదవి చేపట్టారు. 10 నెలలు కూడా తిరగకుండానే అమెరికా ప్రతినిధుల సభ ఆయనకు ఉద్వాసన పలకడం గమనార్హం.

ఆ ఒప్పందమే కారణమా?

గతేడాది జరిగిన మధ్యంతర ఎన్నికల్లో అమెరికా కాంగ్రెస్ (పార్లమెంటు) ఎగువసభ సెనెట్‌ను అధికార డెమోక్రటిక్ పార్టీ కైవసం చేసుకొంది. కానీ, ప్రజాప్రతినిధుల సభలో మెజారిటీ సాధించలేక పోయింది. దిగువసభలోని మొత్తం 435 సీట్లకు డెమోక్రాట్లు 213 సీట్లు గెలిస్తే, ప్రతిపక్ష రిపబ్లికన్లు అంతకు తొమ్మిది సీట్లు ఎక్కువగా 222 సీట్లతో మెజారిటీ పక్షంగా నిలిచారు. అయినప్పటికీ సభాపతిని ఎన్నుకోవడానికి రిపబ్లికన్లు ఆపసోపాలు పడ్డారు. పార్టీలో అంతర్గత విభేదాల కారణంగా రిపబ్లికన్ల మధ్య అంత సులువుగా ఏకాభిప్రాయం కుదరలేదు. నాలుగు రోజుల పాటు ఏకంగా 15 దఫాలు ఓటింగ్ నిర్వహించగా.. చివరకు కెవిన్ మెకార్థీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. అయితే, ఆ సమయంలో మెకార్థీ.. పదవిని చేజిక్కించుకోవడం కోసం పార్టీ నేతలతో ఓ ఒప్పందం చేసుకున్నారు. తన ఉద్వాసనకు ఒక్క రిపబ్లికన్ సభ్యుడు డిమాండ్ చేసినా అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్‌కు సమ్మతిస్తానన్న అన్నారు. ఇప్పుడదే ఒప్పందంతో మెకార్థీపై రిపబ్లికన్ నేత మ్యాట్ గేజ్ అవిశ్వాసం తీసుకొచ్చారు. దీనిపై ఓటింగ్ చేపట్టి మెకార్థీని తొలగించారు.

దేశంలో 20 నకిలీ వర్సిటీలు

అమాయక విద్యార్థులను మోసం చేస్తున్నారంటూ యూజీసీ లేఖలు

న్యూఢిల్లీ: దేశంలో 20 నకిలీ విశ్వవిద్యాల యాలు నడుస్తున్నాయని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) తెలిపింది. వీటిలో అత్యధిక వర్సిటీలు దేశ రాజధాని ఢిల్లీలో కొనసాగుతున్నా యని వివరించింది. ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, మహారాష్ట్ర, పుదుచ్చేరి, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో బూటకపు యూనివర్సిటీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఈ మేరకు ఆయా యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లకు యూజీసీ ఓ లేఖ రాసింది. 1956వ సంవత్సరపు యూజీసీ చట్టంలోని సెక్షన్ 2(ఎఫ్) లేదా సెక్షన్ 3 ప్రకారం వాటిని యూనివర్సిటీలుగా పరిగణించలేమని ఆ లేఖలో స్పష్టం చేశారు. ఈ సంస్థలు యూనివర్సిటీ పేరిట చలామణి అవుతూ అమాయకులైన విద్యార్థులను మోసం చేసి, డిగ్రీలు ఇస్తున్నాయని తెలిపింది. 'మీ మోసపూరిత చర్య కారణంగా అనేక మంది విద్యార్థులు ఇబ్బంది పడడం ఆందోళన కలిగిస్తోంది' అని ఆ లేఖలో నకిలీ యూనివర్సిటీలను తూర్పార పట్టింది.

నకిలీ వర్సిటీలలో ఎనిమిది రాజధాని ఢిల్లీలోనే ఉన్నాయి. ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అండ్ ఫిజికల్ హెల్త్ సైన్సెస్ రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీ (అలీపూర్), కమర్షియల్ యూనివర్సిటీ లిమిటెడ్ (దర్యాగంజ్), యునైటెడ్ నేషన్స్ యూని వర్సిటీ, ఒకేషనల్ యూనివర్సిటీ, ఏడీఆర్-సెంట్రిక్ జ్యూరిడికల్ యూనివర్సిటీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, విశ్వకర్మ ఓపెన్ యూనివర్సిటీ ఫర్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్, రోహిణిలోని ఆధ్యాత్మిక్ విశ్వవిద్యాలయ సంస్థలు దేశ రాజధానిలోనే కార్యకలాపాలు సాగిస్తున్నాయి.

నకిలీ యూనివర్సిటీల జాబితాలో క్రైస్ట్ న్యూ టెస్టామెంట్ డీమ్డ్ యూనివర్సిటీ (గుంటూరు), బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా (విశాఖపట్నం), బడగాన్వీ సర్కార్ వరల్డ్ ఓపెన్ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ సొసైటీ (బెల్గాం), సెయింట్ జాన్స్ యూనివర్సిటీ (కిషనట్టం), రాజా అరబిక్ యూనివర్సిటీ (నాగపూర్), శ్రీ బోధి అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (పుదుచ్చేరి), గాంధీ హిందూ విద్యాపీఠ్ (అలహాబాద్), నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ ఎలక్ట్రో కాంప్లెక్స్ హోమియోపతి (కాన్పూర్), నేతాజీ సుభాష్ చంద్రబోస్ యూనివర్సిటీ (అలీఘర్), భారతీయ శిక్షా పరిషత్ (లక్నో), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్ మెడిసిన్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్ మెడిసిన్ అండ్ రిసెర్చ్ (పశ్చిమ బెంగాల్) ఉన్నాయి.

వెయ్యిసార్లు దాడులు చేసినా..

- ఒక్కపైసా కూడా గుర్తించలేకపోయారు : కేజ్రీవాల్



న్యూఢిల్లీ: ఆప్ నేత సంజయ్ సింగ్‌కు మద్దతుగా మోడీ ప్రభుత్వంపై ఆ పార్టీ అధ్యక్షుడు, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ బుధ వారం విరుచుకుపడ్డారు. కేంద్రం వెయ్యిసార్లకు పైగా సోదాలు జరిపినా అక్రమ సంపాదన కింద ఒక్క పైసాను కూడా గుర్తించలేక పోయారని అన్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసుకు సంబంధించి ఆప్ నేత సంజయ్ సింగ్ నివాసంలో బుధవారం ఉదయం నుండి సోదాలు జరుపుతున్న సంగతి తెలిసిందే. " గత ఏడాది కాలంగా చూస్తున్నాం. మద్యం కుంభకోణం పేరుతో కేంద్రం హడావిడీ చేస్తోంది. వెయ్యికి పైగా దాడులు నిర్వహించగా.. ఒక్క పైసా కూడా రికవరీ కాలేదు" అని అన్నారు.

ఏడాది కాలంగా కేంద్రం 'స్కామ్' అని ఆరోపిస్తూనే ఉన్నారని..తాను విచారణ చేసానని.. స్కామ్ జరగలేదని అన్నారు. సంజయ్ సింగ్ నివాసంలోనూ ఏమీ గుర్తించలేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రానికి ఓడిపోతామనే భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. దీంతో ఓడిపోయే (అధికార) పక్షం చివరి ప్రయత్నంగా ఈ దాడులు కనిపిస్తున్నాయని అన్నారు. ప్రతిపక్షనేతలతో పాటు ప్రత్యర్థులను, విమర్శకులను వేధించేందుకు మోడీ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తోందని మండిపడ్డారు. న్యూస్ క్లిక్ కార్యాలయంపై దాడులు కూడా ఇందులో భాగమేనని పేర్కొన్నారు. " నిన్న జర్నలిస్టులపై దాడులు చేశారు. ఈ రోజు సంజయ్ సింగ్ వంతు.. ఎన్నికల వరకు ఆగండి...దాడులు ఇంకా తీవ్రతరం కావచ్చు' అని అన్నారు.

భూకుంభకోణం కేసులో లాలూకు బెయిల్



న్యూఢిల్లీ: భూ కుంభకోణం కేసులో రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ) అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్‌కి ఢిల్లీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇదే కేసుకు సంబంధించి ఆయన భార్య రబ్రీదేవి, కుమారుడు, బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్‌లకూ బెయిల్ జారీ చేసింది. ప్రత్యేక సీబీఐ జడ్జి గీతాంజలి గోయల్ బుధవారం బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 2004-2009 మధ్య లాలూ కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో రైల్వేలో ఉద్యోగాలు ఇప్పించేందుకు కొందరు అభ్యర్థుల నుంచి భూములు తీసుకున్నారంటూ లాలూతో పాటు మరో 15 మందిపై గతేడాది మేలో సిబిఐ కేసు నమోదుచేసిన సంగతి తెలిసిందే. ఇదే కేసులో ఈ ఏడాది జులై 3న సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసింది. రైల్వేలోని వివిధ జోన్‌లలో గ్రూప్ డి పోస్టుల్లో పలువురిని నియమించినట్లు పేర్కొంది. ఈ ఏడాది సెప్టెంబరు 22న ఈ కేసులో విచారణకు హాజరుకావాలని నిందితులకు సమన్లు జారీ చేసింది.

నమ్మశక్యం కాని ధరతో నథింగ్ ఫోన్ (2)

నవతెలంగాణ-హైదరాబాద్ : లండన్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న కన్స్యూమర్ టెక్ బ్రాండ్, నథింగ్ ఇటీవల విడుదల చేసిన ఫోన్(2), అసలు ధర INR 44,999/-, ఇప్పుడు అక్టోబర్ 8 న ప్రారంభమయ్యే ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్‌లో తగ్గింపు ధరతో INR 32,999/- కు లభిస్తుంది. ప్లస్ మెంబర్‌లు నథింగ్ పై ప్రత్యేక ధరకు ఒక రోజు ముందుగానే పొందగలరు. ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ సందర్భంగా నథింగ్ ఫోన్ (2)ని కొనుగోలు చేయడానికి ప్రధాన కారణాలు ఇక్కడ ఉన్నాయి : ప్రీమియం పనితీరు: స్నాప్ డ్రాగన్ 8+ Gen 1 మొబైల్ ప్లాట్‌ఫారమ్ మరియు 4700 mAh బ్యాటరీతో ప్యాక్ చేయబడిన ఫోన్ (2) వేగవంతమైన పనితీరు మరియు ఎక్కువ సేపు నిలిచి వుండే బ్యాటరీని అందిస్తుంది. వినియోగదారులు వేగంగా మరియు వైర్‌లెస్‌గా ఛార్జ్ చేయవచ్చు, 20 నిమిషాల కంటే తక్కువ వ్యవధిలో 50% ఇది ఛార్జ్ అవుతుంది.

48 గంటల్లో 59 మంది మృతి

మహారాష్ట్రలోని రెండు ప్రభుత్వ ఆస్పత్రుల్లో దారుణం

- ఉన్నత స్థాయి విచారణకు సీఎం ఆదేశం

ముంబయి : మహారాష్ట్ర ప్రభుత్వ ఆస్పత్రుల్లోన మృత్యు ఘంటికలు మోగుతున్నాయి. గత 48 గంటల్లో రెండు ఆస్పత్రుల్లో మొత్తం 59 మరణాలు నమోదయ్యాయి. నాందేడ్‌లోని శంకర్‌రావ్ చవాన్ ఆస్పత్రిలో 35, ఔరంగాబాద్‌లోని ఘాటి ఆస్పత్రిలో 24 మంది మరణించారు. ఈ ఘటనలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే స్పందించారు. నాందేడ్, ఘాటి మరణాలను తీవ్రంగా పరిగణించారు. ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు. మందుల కొరత, వైద్యులు అందుబాటులో లేకపోవడం వల్లే నాందేడ్, ఘాటిలో మరణాలు జరిగాయని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఆయన కొట్టిపారేశారు. " దర్యాప్తు కమిటీ కనుగొన్న తర్వాత దోషులు శిక్షించబడతారు. మేము ఈ సంఘటనలను తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఔరంగాబాద్‌లోని నాందేడ్, ఘాటిలోని ఆస్పత్రులను సందర్శించి నివేదిక సమర్పించడానికి మంత్రి, కార్యదర్శి, అధికారుల బందాన్ని పంపాము"అని షిండే చెప్పారు.

అయితే, మందుల కొరత, వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్లనే 16 మంది చిన్నారులు సహా 35 మంది మృతి చెందారని కాంగ్రెస్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ ఆరోపించారు. "మరో 70 మంది పరిస్థితి విషమంగా ఉంది. తెలియని కారణాల వల్ల మందుల సరఫరా మరియు వైద్యుల నియామకం నిలిచిపోయి చాలా మంది ప్రాణాలను బలిగొన్నాయని మాకు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా నిర్ణయించి, వ్యవస్థను మెరుగుపరచాలి" అని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రజారోగ్య శాఖ ఔషధాల కొనుగోలుకు 40 శాతం కమీషన్ డిమాండ్ చేయడంతో మందుల సరఫరా కాంట్రాక్టు నిలిచిపోయిందని మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానా పటోలే ఆరోపించారు. థానే మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలోని సివిక్ ఆస్పత్రిలో ఇంతకుముందు 17 మంది మరణించారనీ, అయితే అలాంటి విషాదాల నుంచి ఇప్పటివరకు గుణపాఠం నేర్చుకోలేదని ఆయన అన్నారు. "రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థ అవినీతి వ్యాధితో బాధపడుతున్నది. మొత్తం వ్యవస్థ వెంటిలేటర్‌పై ఉంది. ప్రభుత్వాస్పత్రుల్లో సరిపడా వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో పాటు మందుల కొరత కూడా ఉన్నది. ఆస్పత్రుల్లో పరికరాలు పనిచేయక నిరుపయోగంగా ఉన్నాయి. ప్రధాన నగరాల్లో ఆరోగ్య సేవల పరిస్థితి ఇలా ఉంటే గ్రామీణ ఆస్పత్రుల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వంపై ఐపీసీ 302 కింద నేరపూరిత హత్య కేసు నమోదు చేయాలి" అని పటోల్ డిమాండ్ చేశారు. ఎంఎన్ఎస్ చీఫ్ రాజ్ థాకరే కూడా ట్రిపుల్ ఇంజన్ ప్రభుత్వం సామాన్య ప్రజలకు ప్రజారోగ్యం అందించడంలో విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రెండేండ్లుగా విచారణ

- 201 మంది సాక్షుల్లో నిలిచింది నలుగురు మాత్రమే
- లఖింపూర్ ఖేరీ ఘటనలో లేని పురోగతి

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన యూపీలోని లఖింపూర్ ఖేరీ ఘటనకు రెండేండ్లు గడిచాయి. ఇందులో ఇప్పటికీ విచారణ కొనసాగుతున్నది. 2021లో తీసుకొచ్చిన వివాదాస్పద మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన నిరసనలో ఎనిమిది మంది మరణించడం దేశవ్యాప్త ఆగ్రహజ్వాలలను రేకెత్తించింది. భారతదేశంలో అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రంగా కొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రాకు చెందిన కారు నిరసన చేస్తున్న రైతుల పైకి ఎక్కించటంతో నలుగురు రైతులు, ఒక స్థానిక జర్నలిస్టు (మరో ముగ్గురు వ్యక్తులు గుంపు చేతిలో మరణించారు) మరణించారు. ఇది దర్యాప్తును పర్యవేక్షించడానికి సుప్రీంకోర్టును ప్రేరేపించింది. మంత్రి కుమారుడు ఆశిష్ మిశ్రా ఈ సంఘటనకు సంబంధించిన ప్రధాన కేసులో కీలక నిందితుడిగా పేర్కొనబడ్డారు. హత్యకు గురైన మరో ముగ్గురితో సంబంధం ఉన్న రెండో కేసు సైతం ఉన్నది. ఇందులో ఒక సంవత్సరం పాటు జైలులో కూడా గడిపారు.



రెండేళ్లు గడిచినా ఈ కేసు విచారణలో పురోగతి కనిపించటం లేదు. ఉన్నత స్థాయి విచారణ స్థానిక కోర్టు ఆధ్వర్యంలో సాగుతున్నది. ఈ కేసులో జనవరి 12న విచారణ ప్రారంభించిన అదనపు జిల్లా న్యాయమూర్తి సునీల్ కుమార్ వర్మ ముందు 171 మంది ప్రాసిక్యూషన్ సాక్షులలో నలుగురు మాత్రమే తమ వాంగ్మూలాలను నమోదు చేయటం గమనార్హం. దాదాపు 30 మంది సాక్షుల జాబితాను డిఫెన్స్ సమర్పించింది. 2021లో హత్యకు గురైన రైతు గుర్విందర్ సింగ్ తండ్రి జగ్జీత్ సింగ్ ఆ రోజు కోర్టుకు హాజరైన ప్రాసిక్యూషన్ తరపు మొదటి సాక్షి. అప్పటి నుంచి మరో ముగ్గురు సాక్షులు కోర్టు ముందు నిలువగా, ఐదో సాక్షి వాంగ్మూలం కొనసాగుతున్నది.

దేశంలో, రాష్ట్రంలో ప్రతిపక్షం బలోపేతం కావాలి

ఆదర్శనేత దేవేందర్‌గౌడ్

- 'అంతరంగం' పుస్తకావిష్కరణలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

దేశంలో, రాష్ట్రంలో ప్రతిపక్షం బలోపేతం కావాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు వ్యాఖ్యానించారు. అప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని చెప్పారు. చట్టసభల్లో చర్చకు అవకాశం ఇచ్చి, పటిష్టమైన చర్చల ద్వారా ప్రభుత్వాలను నిలదీయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల ఆస్తులను ధ్వంసం చేస్తే నష్టం ప్రజలకేనని చెప్పారు. ఈచర్యలు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తాయని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని ఓక హోటల్‌లో మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యులు తూళ్ల దేవేందర్‌గౌడ్ తన రాజకీయ అనుభవాలతో కూడిన ' అంతరంగం ' పుస్తకంతోపాటు రాజ్యసభ, అసెంబ్లీల్లో చేసిన ప్రసంగ పాఠాల పుస్తకాలను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వెంకయ్యానాయుడు మాట్లాడుతూ రాజకీయాల్లో శత్రువులు ఉండరనీ, ప్రత్యర్థులు మాత్రమే ఉంటారని అభిప్రాయపడ్డారు. అప్పట్లో మాకు ఇందిరాగాంధీని రాజకీయ ప్రత్యర్థిగా మాత్రమే చూశామని అన్నారు. అలాగే కమ్యూనిస్టులను సిద్దాంత ప్రత్యర్థులుగా మాత్రమే పరిగణించామన్నారు. అప్పట్లో సభల్లో అర్థవంతమైన చర్యలు జరిగాయనీ, ఇప్పుడు దారుణంగా పడిపోయాయని గుర్తు చేశారు. కులం, మతం, వర్గం, ప్రాంతాల పేరిట గొడవలు పడాల్సిన అవసరం లేదన్నారు. దీనిమూలంగా ఐక్యత దెబ్బతింటుందని వ్యాఖ్యానించారు. సభల్లో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలనీ, ప్రజాసమస్యలపై చర్చించాలని చెప్పారు. దేవేందర్‌గౌడ్ ఆదర్శ నేత అని అభినందించారు. ఆయన రాసిన పుస్తకాలను అందరూ చదవాలని పేర్కొన్నారు. ప్రజల తీర్పును అందరూ గౌరవించాలని కోరారు. పదవీ విరమణ మాత్రమే చేశాననీ, పెదవీ విరమణ చేయాలని అభిప్రాయపడ్డారు. పత్రికలు ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో కీలకంగా ఉండాలని చెప్పారు. పత్రికలు అద్దంలా ఉండాలనీ, ప్రజల అభిప్రాయాలకు దర్పణంగా కనిపించాలని వివరించారు. ఎన్టీఆర్, నర్రా రాఘవరెడ్డిలను ఈసందర్భంగా వెంకయ్యనాయుడు గుర్తు చేశారు. రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ దేవేందర్‌గౌడ్ సభల్లో స్టేట్స్‌మెన్‌లా వ్యవహరించారని ప్రశంసించారు. అప్పటికి, ఇప్పటికీ సభల్లో విలువలు ఘోరంగా పడిపోతున్నాయని వివరించారు. మంత్రి దేవేందర్‌గౌడ్ సమర్థవంతం పనిచేశారని చెప్పారు. అంతరంగం పుస్తక రచయిత, మాజీ హోంమంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్ మాట్లాడుతూ రాజ్యసభ, శాసనసభల్లో చేసిన ప్రసంగాల ఆధారంగా మూడు పుస్తకాలు, రాజకీయాలు, ఇతర అంశాలపై అంతరంగం పుస్తకం రాసినట్టు చెప్పారు. నాడు ప్రజాస్వామ్యయుతంగా సభను నడిపించారనీ, ఇప్పుడు అవి కరువు అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమానికి దేవేందర్‌గౌడ్ కుమారుడు విజయేందర్ అధ్యక్షత వహించగా, సీనియర్ జర్నలిస్టు విక్రమ్ పూలే వందన సమర్పణ చేశారు. దేవేందర్‌గౌడ్ భార్య వినోద, కుమారుడు వినయేందర్, వీరేందర్, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల కోసమే ఎన్టీఆర్ జపం

- జూనియర్ స్పందించకపోతే పట్టించుకోను : బాలకృష్ణ వ్యాఖ్యలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణలో ఎన్నికలు వస్తున్నాయని కొందరు ఇప్పుడు తన తండ్రి ఎన్టీఆర్ జపం చేస్తున్నారని సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యానించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్‌భవన్‌లో తెలంగాణ టీడీపీ కార్యకర్తలతో భేటి అయ్యారు. ఇందులో టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ తదితర నేతలు సైతం పాల్గొన్నారు. ఈసందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టుపై సినిమావాళ్ల స్పందించకపోవడాన్ని పట్టించుకోబోనని అన్నారు. త్వరలో తెలంగాణలో ఎన్నికలు ఉన్నాయనీ, ఈ సమయంలో ఏపీలో జరిగిన పరిణమాలు, చంద్రబాబు హయాంలో చేసిన అభివృద్ధి కలిసి వస్తుందన్నారు. బాబు నిజాయితీ గురించి అందరికీ తెలిసిందేనని అన్నారు. రాజకీయ కక్షతోనే ఆయనపై అబద్ధపు కేసులు పెట్టారని వివరించారు. రిమాండ్‌లోకి తీసుకున్నాక సెక్షన్‌లు చెబుతున్నారని చెప్పారు. ప్రతిఒక్కరూ బాబు అరెస్ట్‌ని ఖండిస్తున్నారని పేర్కొన్నారు. ఇంతకాలం తెలంగాణలో టీడీపీ అజ్ఞాతంలో ఉందనీ, ఇప్పుడు మళ్లీ చైతన్యం వస్తున్నదని అభిప్రాయపడ్డారు. రాజకీయ లబ్ధికోసం కాకుండా తెలుగువారి గౌరవం కోసం పనిచేద్దామని అన్నారు. కేసులు, అరెస్టులకు భయపడేది లేదన్నారు. న్యాయవ్యవస్థపై మాకు నమ్మకం ఉందన్నారు. ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని వివరించారు. తెలంగాణలో అంతా మసిపూసి మారేడుకాయ చేస్తున్నారని వివరించారు. పార్టీ పునర్వైభవానికి ప్రతిక్షణం పోరాడతామనీ, పొత్తుల గురించి చంద్రబాబు నిర్ణయిస్తారని వివరించారు. తెలంగాణలో టీడీపీ లేదు అన్న వారికి మేమేంటో చూపిస్తామని అన్నారు. ఏపీలో ఒక సైకో పరిపాలన నడుస్తున్నదన్నారు. ప్రజాసంక్షేమం గాలికి వదిలి ప్రతిపక్ష నాయకులను ఇబ్బందిపెట్టే రాజకీయం అక్కడ జరుగుతున్నదన్నారు. 17ఏ సెక్షన్ పాటించకుండా చంద్రబాబును ఎలా అరెస్ట్ చేస్తారనేదే మా ప్రశ్న అని అన్నారు. ఈ విషయంలో కేంద్రం హస్తం ఉందో, లేదో అవగాహన లేదన్నారు. అనవసరంగా ఎవరిపైనా నిందలు వేయమని చెప్పారు.

ఎన్నికల నేపథ్యంలో మరో తాయిలం

- బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌కు కృష్ణాజలాల నీటివాటా సమస్య

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఎన్నికల నేపథ్యంలో కేంద్రంలోని మోడీ సర్కార్ వరుసబెట్టి తాయిలాలను ప్రకటిస్తున్నది. ఇందుకు కేంద్ర క్యాబినెట్‌లో పలు నిర్ణయాలు చేసి నమ్మబలికే ప్రయత్నం చేస్తున్నది. దాదాపు తొమ్మిదేండ్లుగా పెండింగ్‌లో పెట్టిన అనేక అంశాలను ఎన్నికల తరుణంలో ముందుకుతెచ్చి పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నది. కృష్ణా జలాలపై తెలంగాణ ఏర్పాటైన నెల రోజులకే సీఎం కేసీఆర్ లేఖ రాసినా పట్టించుకోని బీజేపీ ప్రభుత్వం, నాలుగైదు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ రానున్న నేపథ్యంలో ఫైలును కదిలించింది. ఇటీవల మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో పర్యటించిన ప్రధాని మోడీ పలు హామీలను గుప్పించారు. పసుపు బోర్డును మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. అలాగే బుధవారం ఢిల్లీల్లో కేంద్ర మంత్రివర్గం కృష్ణా జలాల నీటివాటా సమస్యను తేల్చడానికి ప్రస్తుతం అమల్లో బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌కు అప్పగించింది. త్వరలోనే టర్మ్ ఆఫ్ రెఫరెన్స్(మార్గదర్శకాలు) వెలువరిస్తామని ప్రకటించింది.


ఖమ్మంలో...




కరీంనగర్‌లో...

ఆశాలపై పోలీసుల పిడిగుద్దులు

మంత్రి గంగుల ఇంటి ఎదుట ఉద్రిక్తత | అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులు | కాళ్లతో తన్నుతూ లాక్కెళ్లి అరెస్ట్

ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలి.. పారితోషికంలో లేని పనులను తమతో చేయించొద్దంటూ సమ్మె చేస్తున్న ఆశాల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. సమ్మెపై ప్రభుత్వం స్పందించకపోవడంతో మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ వాలంటీర్ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు, మంత్రుల కార్యాలయాల ముట్టడి చేపట్టారు. ఈ క్రమంలో కరీంనగర్‌లో మంత్రి గంగుల కమలాకర్ ఇంటి వద్ద పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. సీఐటీయూ నాయకులు, ఆశాలపై పిడిగుద్దులు గుద్దుతూ.. కాలితో తన్నుతూ బట్టలు చింపేసి దాడి చేశారు. మంత్రిని కలిపిస్తాం.. లోపలికెళ్లండంటూ తీసుకెళ్లి అరెస్టు చేశారు.

- రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యే కార్యాలయాల ముట్టడి
- సమస్యలను పరిష్కరించాలని వినతి
- పలుచోట్ల అడ్డుకున్న పోలీసులు

నవతెలంగాణ - విలేకరులు

కరీంనగర్‌లో భారీ ర్యాలీ తీసి మంత్రి గంగుల కమలాకర్ ఇంటి ముట్టడి చేపట్టారు. శాంతియుతంగా నిరసన చేపట్టి వినతిపత్రం ఇస్తామని, మంత్రిని కల్పించాలని కోరిన సీఐటీయూ నాయకులను పోలీసులు అడ్డుకోగా తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. సీఐటీయూ నాయకులు ఎడ్ల రమేష్, గుడికందుల సత్యం, ఉప్పునుటి శ్రీనివాస్‌పై పోలీసులు పిడి గుద్దులు గుద్దారు. కాలితో తన్నుతూ బట్టలు చింపేసి దాడి చేశారు. ఆశా కార్యకర్తలైన మహిళలపై పోలీసులు చేతులు వేస్తూ తోసేశారు. కరీంనగర్ టౌన్ ఏసీపీ నరేందర్ వచ్చి పది మంది మాత్రమే లోపలికి వెళ్లాలని సూచించగా, వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తున్న తరుణంలో ముకుమ్మడిగా అరెస్టు చేశారు. నాయకులను టూటౌన్ పోలీస్ స్టేషన్ తరలించారు. ఆశావర్కర్లు 40మందిని త్రీటౌన్‌కు తరలించారు. 75మంది ఆశా కార్యకర్తలను సీపీటీసీకి తరలించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ల శ్రీలత, జిల్లా కోశాధికారి విజయలక్ష్మి, నాయకులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హైదరాబాద్ ముషీరాబాద్ గోల్కొండ చౌరస్తా నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్ వరకు నల్ల జెండాలు పట్టుకుని ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం ప్రకటించిన మధ్యంతర భృతిలో ఆశాల పేరు లేకపోవడం వారిని దగా చేయడమే సీఐటీయూ నేతలు అన్నారు. మధ్యంతర భృతి, పీఆర్సీతో సంబంధం లేకుండా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశాలకు రూ.18,000 ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ర్యాలీకి వస్తున్న 40 మంది ఆశాలను సికింద్రాబాద్ రేతి ఫైల్ బస్ స్టేషన్ వద్ద అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అనంతరం ఆశా వర్కర్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఇతర నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు కూడా వినతిపత్రాలు అందజేశారు. బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలోని మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆశావర్కర్లు రిక్షా తొక్కుతూ నిరసన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు, చేవెళ్లలో ఎమ్మెల్యే కాలే యాదయ్యకు వినతిపత్రం అందజేశారు.

హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ క్యాంప్ ఆఫీస్ ఎదుట ఆశాలు ధర్నా చేపట్టారు. తొలుత పోలీసులు బారికేడ్లు పెట్టి అడ్డుకోవడంతో వాగ్వాదం జరిగింది. దీంతో అక్కడే బైటాయించారు. చివరకు పోలీసులు వారిని వినయ్‌భాస్కర్ వద్దకు తీసుకెళ్లారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఇంటి వద్ద ధర్నా చేశారు.

ఖమ్మంలోని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంప్ కార్యాలయం వద్దకు ధర్నాకు వెళ్తున్న కార్మికులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు అక్కడే బైటాయించారు. ఆశాలను లోపలికి అనుమతివ్వాలని డిమాండ్ చేశారు. పోలీసులు, ఆశా కార్యకర్తలకు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. అనంతరం టూ టౌన్ సీఐ ఆశాలను మంత్రి వద్దకు తీసుకెళ్లగా వినతిపత్రం అందజేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మంత్రి తెలిపారు.

వైరాలో ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట బైటాయించిన నిరసన తెలిపారు. భద్రాచలంలో ఆశా కార్యకర్తలు ఎమ్మెల్యే కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. అశ్వారావుపేటలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఇల్లందులో ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించారు. ఎమ్మెల్యే బయటకు వచ్చి వారి సమస్యలు విన్నారు.

ఆసిఫాబాద్‌లో ఎమ్మెల్యే ఆత్రం సక్కు క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. ఆయన లేకపోవడంతో ప్రధాన ద్వారానికి వినతిపత్రాన్ని అంటించారు. ఖానాపూర్ పట్టణంలో ర్యాలీగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకునికి వినతిపత్రాన్ని అందించారు. నిర్మల్‌లో ర్యాలీగా మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి క్యాంపు కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. కాగజ్‌నగర్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు.



హైదరాబాద్‌లో...


వరంగల్‌లో...

ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలి

- కోఠి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయం వద్ద ధర్నా
- భారీగా పోలీసుల మోహరింపు, అరెస్టు
- నేడు పీహెచ్‌సీల ఎదుట నిరసనలకు పిలుపు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

కాంట్రాక్టు ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని, రాత పరీక్ష రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ ఎంప్లాయిస్ సీఐటీయూ) యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కోఠి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా చేశారు. వివిధ జిల్లాల నుంచి ఏఎన్‌ఎంలు పెద్ద సంఖ్యలో వచ్చారు. పోలీసులు భారీగా మోహరించి వచ్చిన వారిని వచ్చినట్టే అరెస్టు చేశారు. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఆవరణ పోలీసులతో నిండిపోయింది. కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలను అరెస్టు చేసి అంబర్‌పేట్, లాలాగూడ, అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. అరెస్టు అయిన వారిలో యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్, అధ్యక్షులు ఎండీ పసియోద్దీన్, హైదరాబాద్ నగర అధ్యక్షులు జె.కుమార్ స్వామి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్మయి, వివిధ జిల్లాల నాయకులు మంగా, లక్ష్మీబాయి,రమా, షీలా, భవాని, ధనలక్ష్మి, రాజేశ్వరి, బాలమణి, దైవమని తదితరులున్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుతంగా ధర్నాకు కూడా అనుమతించకపోవడం దుర్మార్గం అన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కమిటీ వేసింది.. నెల రోజులు అయినా ఫలితం లేదన్నారు. రెగ్యులర్ కాలేదు, పరీక్ష రద్దు కాలేదన్నారు. ఏరియర్స్ ఇవ్వలేదని చెప్పారు. సమ్మె కాలం వేతనాలు కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులు, నిర్బంధం, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా బుధవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీల ఎదుట దీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ గ్రీన్ వర్క్స్ ప్రయివేటు లిమిటెడ్ భాగస్వామ్యం

నవతెలంగాణ-హైదరాబాద్

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ (సీఈఈ), ఇఎస్‌ఆర్‌ఇఐ గ్రీన్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ (సర్వీస్ ప్రొవైడర్) భాగస్వామ్యంతో నేడు నిర్మల్ మునిసిపల్ కౌన్సిల్ నిర్మల్‌లో మెటీరియల్ రికవర్ ఫెసిలిటీ (ఎంఆర్‌ఎఫ్)ని ప్రారంభించింది. మెటీరియల్ రికవరీ ఫెసిలిటీని మునిసిపల్ కౌన్సిల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మరియు సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ (సీఈఈ) కమిషనర్, ఇతర జిల్లా అధికారులు, జిల్లాధికారి వరుణ్ రెడ్డి (ఐఏఎస్ సమక్షంలో ముఖ్య అతిథి, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ, చట్టం మరియు అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ "ఈ ఎంఆర్‌ఎఫ్ డ్రై - ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణసమర్థవంతమైన పరిష్కారం కాగా, పరిశుభ్రమైన తెలంగాణను రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి పౌరుడు ముందుకు వచ్చి మన నగరాన్ని పచ్చగా, పరిశుభ్రంగా మార్చడానికి సహకరించాలి" అని కోరారు.

సేవా నెట్వర్క్ విస్తరణను వేగవంతం చేస్తున్న భారత్ బెంజ్

నవతెలంగాణ-హైదరాబాద్

డైమ్లెర్ ట్రక్ ఏజీకి పూర్తి అనుబంధ సంస్థ డైమ్లెర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్, భారతదేశంలోని ఉత్తర, ఈశాన్య, దక్షిణాదిలో 5కొత్త 3ఎస్ డీలర్షిప్‌తో భారత్ బెంజ్ విక్రయాలు, సేవా నెట్వర్క్ ను మరింత విస్తరిస్తున్నామని ప్రకటించింది. భారత్ బెంజ్ సేల్స్ అండ్ సర్వీస్ నెట్వర్క్ ఇప్పుడు 320కి పైగా ప్రాంతాల్లో అందుబాటులో ఉండగా, ఇది దేశవ్యాప్తంగా బ్రాండ్, కస్టమర్ సేవల ఉనికిని మరింత బలోపేతం చేస్తుంది. ఈసందర్భంగా డైమ్లెర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ అధ్యక్షుడు, సీబీఓ శ్రీరామ్ వెంకటేశ్వరన్ మాట్లాడుతూ... భారతదేశం మౌలిక సదుపాయాల అభివృద్ధి ఎగువ పథంలో ఉండడం, వాణిజ్య వాహనాల పరిశ్రమకు గొప్ప సంకేతమన్నారు. ఇది అన్ని మార్కెట్లను వేగంగా చేరుకునేందుకు సహాయపడుతుందన్నారు. తాము ప్రస్తుతం 320 సేల్స్ అండ్ సర్వీస్ సెంటర్లను మార్క్ ను దాటగా, 2023 చివరి నాటికి 350 నెట్ వర్క్ స్థానాలను చేరుకుని రాబోయే నెలల్లో తమ విక్రయాలు, సేవల అడుగు జాడలను విస్తరిస్తామన్నారు. ఇది తమ వినియోగదారులకు ఎప్పుడైనా, ఎక్కడైనా వారికి అవసరమైన తమ ఉత్పత్తులు, సేవలను అందుకునేందుకు వెసులుబాటు కల్పిస్తుందన్నారు.

ఛాంపియన్ షిప్స్ 2024 వింబుల్డన్ పబ్లిక్ బ్యాలెట్ ప్రారంభం

నవతెలంగాణ-హైదరాబాద్

ది ఛాంపియన్ షిప్స్ 2024 కోసం వింబుల్డన్ పబ్లిక్ బ్యాలెట్ జూలై 1-14 వరకు నిర్వహిస్తున్నామని ఆల్ ఇంగ్లాండ్ లాన్ టెన్నిస్ క్లబ్ ప్రకటించింది. మొదటిసారి 1924లో ప్రారంభమైన వింబుల్డన్ పోటీలు వచ్చే ఏడాది తన శతాబ్ది మైలురాయిని చేరుకుంటోంది. టిక్కెట్లను ఉత్తమ విధానాలలో రూపొందేందుకు అనువుగా బ్యాలెట్ ఛాంపియన్ షిప్ ను నిర్వహిస్తున్నారు. వింబుల్డన్ పబ్లిక్ బ్యాలెట్ దరఖాస్తులను సెప్టెంబరు 26 మంగళవారం 23.59 బ్రిటిష్ సమ్మర్ టైమ్ (బీఎస్ టీ) నుంచి అక్టోబర్ 10 మంగళవారం వరకు 15 రోజుల వ్యవధిలో చేసుకోవలసి ఉంటుంది. ఈ సందర్భంగా ఆల్ ఇంగ్లాండ్ క్లబ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సాలీ బోల్టన్ మాట్లాడుతూ... గత 100 ఏండ్లలో ఛాంపియన్ షిప్స్ చాలా అభివృద్ధి చెందినప్పటికీ, టిక్కెట్ల కోసం వింబుల్డన్ పబ్లిక్ బ్యాలెట్ ను నిర్వహించే సంప్రదాయం కొనసాగుతుందన్నారు. టికెటింగ్ కు తమ విధానంలో ఇది ఒక ప్రత్యేక అంశంగా మిగిలిపోయిందన్నారు. ఈ ఏడాది రికార్డు ఆసక్తికి అనుగుణంగా ఇప్పుడు ఛాంపియన్షిప్స్ 2024 కోసం ఎదురుచూడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మాజీ వింబుల్డన్ ఛాంపియన్ లియాండర్ పేస్, అంకిత్ రైనా తదితరులు తమ అనుభవాలను పంచుకున్నారు.

సోల్ ఆఫ్ సౌత్ రుచికరమైన థాలీస్తో రుచికరమైన పండుగ చేసుకోండి

నవతెలంగాణ-హైదరాబాద్



సోల్ ఆఫ్ సౌత్ లో పసందైన పండుగ రుచులతో సమయం ఆసన్నమైంది. పండుగ వాతావరణం వచ్చింది. మీ జిహ్వాభి రుచులను సంతృప్తి పరుచుకునేందుకు ఇదే సరైన సమయం. వెజ్ థాలీస్, కోడి గుజ్జు లేదా మాసం గుజ్జు అయినా, ఎస్ ఓ ఎస్ లో మీరు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు నుండి ప్రామాణికమైన దక్షిణ భారత వంటకాలను ఎంచుకునేందుకు ఎన్నో అవకాశాలు వున్నాయి. పండుగ సీజన్లో అందమైన వాతావరణం, అద్భుతమైన సేవ, రుచికరమైన ఆహారం, సోల్ ఆఫ్ సౌత్లో మాత్రమే పొందగలరు. సోల్ ఆఫ్ సౌత్ ఫె స్టివ్ థాలీస్ హైదరాబాద్ ఫిల్మ్ నగర్ సుజనా వన్ 210, రోడ్ నెం.82, 1వ అంతస్తులో మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 3.30 వరకు జరుగుతుంది. ప్రారంభ ధర రూ.499ల నుండి ఉంటుంది.



మహిళా హక్కుల కోసం ఉద్యమం

- 33శాతం రిజర్వేషన్లు 2024 ఎన్నికల్లోనే అమలు చేయాలి : మల్లు లక్ష్మి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహిళా హక్కుల కోసం ఉద్యమించాలనీ, 33 శాతం రిజర్వేషన్లను 2024 ఎన్నికల్లో అమలు చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు.' బీజేపీ, బీఆర్ఎస్‌ను గద్దె దించుదాం, మహిళలను, దేశాన్ని రక్షించుకుందాం' అంటూ చలో ఢిల్లీ కార్యక్రమానికి ర్యాలీగా బయలు దేరారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ పాలకుల విధానాల నుంచి మహిళలను, దేశాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. వీరి విధానాల వల్ల మహిళలపై నిత్యం దాడులు, దౌర్జన్యాలు, లైంగిక దాడులు నిత్యకృత్యమయ్యాని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో ఏండ్లుగా మహిళా రిజర్వేషన్ల కోసం పోరాటాలు నిర్వహిస్తున్నా..పట్టించుకోని వారు రిజర్వేషన్ల చట్టం చేశారనీ, అయితే..ప్రస్తుత ఎన్నికల్లో అమలు చేయకుండా కాలయాపనకు కుట్ర జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా పోరాటాల ఫలితంగా వచ్చిన రిజర్వేషన్లను 2024 ఎన్నికల్లో అమల్లోకి తేవాలని డిమాండ్ చేశారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలపై, బతుకు తెరువులపై ముందెన్నడూ లేని రీతిలో దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు ఏమి మాట్లాడాలి, ఏ ఆహారం తినాలి, ఏ బట్ట కట్టాలన్నది బీజేపీ నాయకులు శాసిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఈ పద్ధతి తగదని హితవు పలికారు. మరో పక్క నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి పేదలపై భారాలు మోపుతున్నారని, వీటిపై దృష్టి పెట్టకుండా మహిళలను కించపరిచే విధంగా ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు.

నేటి నుంచి మానసిక ఆరోగ్య వారోత్సవాలు

- అక్టోబర్ 10న మానసిక ఆరోగ్య దినోత్సవం : డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం అక్టోబర్ 10 సందర్భంగా వారం రోజులపాటు మానసిక ఆరోగ్య అవగాహన వారోత్సవాలను అక్టోబర్ 4 నుంచి 10 వరకు నిర్వహించనున్నట్టు ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్-ఇండియా జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. నవభారత లయన్స్ క్లబ్, ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ సంయుక్తాధ్వర్యంలో ఏడు రోజుల పాటు కార్యక్రమాలుంటాయని తెలిపారు. మానసిక ఆరోగ్యం సార్వత్రిక హక్కనీ, అది అనారోగ్యం పాలైతే వ్యక్తిత్వాన్ని చంపేస్తుందని తెలిపారు. రామకృష్ణ మఠం బాలల సేవా విభాగం, ఇందిరా పార్క్, ఎస్సీ బాలికల హాస్టల్లో, మాడపాటి హనుమంతరావు ఉన్నత పాఠశాలలో, మొరంబంద పాఠశాలలో జరుగుతాయని వివరించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు 9390044031/40 ఉచిత ఫోన్ కౌన్సెలింగ్ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ రెండవ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ జి.మహేంద్ర కుమార్ రెడ్డి, డాక్టర్ రవ్వ హరి కుమార్, సి.హెచ్.గోపాల్ కృష్ణ, బి. వినయ్, జి.కృష్ణవేణి, డా.స్వరూపా రాణి, అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సైకాలజిస్టులు డా.జి.వీరభద్రం, డా.క్యార్లిన్, ఆంధ్ర సైకాలజిస్టులు డా.జనార్ధనం, డా.మహాలక్ష్మీ కుమార్, డా.పి.రమేష్ కుమార్, డా.శ్రీనివాస్, డా.లలిత పాల్గొంటారని తెలిపారు.

పేదల గుడిసెల జోలికి వస్తే ఖబర్దార్

- ఇండ్ల స్థలాలకు పట్టాలివ్వాల్సిందే
- భూకబ్జాదారులు, గుండాలను తరిమికొడతాం
- భూపాలపల్లి, హన్మకొండ జిల్లాల్లోని భూపోరాట కేంద్రాల్లో.. : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య



నవతెలంగాణ-భూపాలపల్లి/హనుమకొండ చౌరస్తా

పేదల ఇండ్ల స్థలాలకు పట్టాలు, ఇండ్లు కట్టించి ఇవ్వాల్సిందేనని, భూకబ్జాదారులు, గుండాలను తరమికొట్టి వారి సమస్యలు పరిష్కరించేవరకూ పేదోళ్లకు ఎర్రజెండా అండగా ఉంటుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య తెలిపారు. జయశంకర్-భూపాలపల్లి, హన్మకొండ జిల్లాలో పేదలు వేసుకున్న గుడిసె ప్రాంతాలను మంగళవారం ఆయన సందర్శించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పాత ఎర్ర చెరువులోని సర్వేనెంబర్-280, 282, 283, 284, 285లో పేదలు వేసుకున్న గుడిసెల ప్రాంతాన్ని సందర్శించిన అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు, రాష్ట్రవ్యాప్తంగా 66 కేంద్రాల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గుడిసెల పోరాటం కొనసాగుతుందన్నారు. వరంగల్ జిల్లాలోని జక్కలొద్ది భూ పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు 58, 59 జీవో ప్రకారం ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతేడాదిగా ప్రజలు ఎండనక, వాననక కారు చీకట్లో కూడా ఎన్నో కష్టాలనోర్చుకుని గుడిసెలల్లో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళలోని కమ్యూనిస్టు ప్రభుత్వం సర్వే చేసి ఇండ్లు లేని పేదలకు ఇండ్లు నిర్మించి వారికి అండగా నిలిచిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో గుడిసెలు వేసుకున్న పేద ప్రజలకు ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ.10 లక్షలు.. మొత్తం రూ.15లక్షలు.. ఇల్లు కట్టుకోవడానికి ఇవ్వాలని కోరారు. లేదంటే ప్రజలను సమీకరించి ప్రభుత్వాన్ని గద్దెదించే వరకూ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

హన్మకొండ జిల్లా గోపాల్‌పూర్ భూ పోరాట కేంద్రంలో హన్మకొండ పశ్చిమ మండల కార్యదర్శి వంకుడోత్ వీరన్న నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సభలో వీరయ్య మాట్లాడారు. 21 ఎకరాల గోపాల్‌పూర్ చెరువులో 14 ఎకరాలు కబ్జాకు గురికాగా మిగిలిన 7 ఎకరాల భూమిలో పేదలు గుడిసెలు వేసుకుంటే జేసీబీలతో కూల్చి వేస్తూ వారి కడుపుకొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 56వ డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్.. ఎక్కడ ఖాళీ జాగాలు కనబడితే వాటిని కబ్జా చేయడం తన పని అని, ఇప్పటికైనా కార్పొరేటర్ ఆగడాలను స్థానిక ఎమ్మెల్యే కట్టడి చేయాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల కోసం మన దగ్గర కొచ్చే బీజేపీ, బీఆర్ఎస్ బీఆర్ఎస్ నాయకులకు మన ఓటు ఆయుధంతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

ఇండ్ల పట్టాలిచ్చేంతవరకు ఐక్యంగా పోరాటం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశాల్లో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్రాములు, హన్మకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు వెలిశెట్టి రాజయ్య, రజినీకాంత్, గుర్రం దేవేందర్, ఆత్మారి శ్రీకాంత్, హన్మకొండ పశ్చిమ మండల కమిటీ సభ్యులు కే.రవీందర్, బొట్ల స్వామిదాస్, వి.రాజు, ప్రజా సంఘాల నాయకులు, గుడిసె వాసులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యారోగ్యశాఖలో జీవో 142 రద్దు చేయాలి

- 5న చలో డైరెక్టరేట్
- రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యారోగ్యశాఖలో జీవో 142ను రద్దు చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన డాక్టర్లు, పారామెడికల్ ఉద్యోగుల యూనియన్స్, అసోసియేషన్స్‌ల రౌండ్ టేబుల్ సమావేశానికి కె.యాదానాయక్ (సీఐటీయూ) అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ల యూనియన్ నుండి డాక్టర్ బి రమేష్, డాక్టర్ లాలు ప్రసాద్ (డాక్టర్స్ యూనియన్), కె.సాయి రెడ్డి, రాజశేఖర్, రాబర్ట్ బ్రూస్ (టిఆర్ఎస్కేవి), కె.యాదానాయక్, బలరాం (సీఐటీయూ) శ్యాంసుందర్, వెంకటేశ్వర రెడ్డి (ఐఎన్ టీయూసీ), భరత్ సత్యనారాయణ, చంద్ర ప్రకాష్ (సీహెచ్‌ఓల అసోసియేషన్), కొప్పు ప్రసాద్ (హెల్త్ ఎక్సటెన్షన్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్), రామేశ్వరి (ఏఎన్ఎం,హెచ్‌వి,పిహెచ్ఎన్ అసోసియేషన్), రామలక్ష్మి (ఎస్సీ.ఎస్టీ అసోసియేషన్), వీరారెడ్డి (ఫార్మసిస్టుల అసోసియేషన్), శ్రీనివాస్ (బీసీ ఉద్యోగుల అసోసియేషన్), తిరుపతి (ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్) పాల్గొన్నారు. జీవో 142ను రద్దు చేయాలనీ, అక్టోబర్ 5న (నేడు) ఉదయం 10 గంటలకు ఛలో డైరెక్టరేట్ నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. ఛలో డైరెక్టరేట్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో డాక్టర్ వసంత్, డాక్టర్ అన్నపూర్ణ, అశోక్, ప్రకాష్, గుండయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోసం వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు, రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ గడల శ్రీనివాసరావులను కలిసి ప్రయత్నించినట్టు తెలిపారు. అయితే అధికార యంత్రాంగం నుంచి సరైన సమాధానం లభించకపోవడం, నిర్లక్ష్య వైఖరి ఉద్యోగ సంఘాల నాయకులను అనివార్యంగా ఐక్య ఉద్యమాల వైపుకు నడిపించిందని తెలిపారు. వైద్యారోగ్యశాఖలో కార్మిక సంఘాలు, క్యాడర్ సంఘాలు జీవో 142 రద్దు పోరాట కమిటీగా ఏర్పడి సమ్మె నోటీస్ ఇచ్చాయని వారు గుర్తుచేశారు.

దేశంలోనే అత్యంత మలేరియా ప్రభావిత ప్రాంతాలైన భద్రాచలం, ములుగు, ఆసిఫాబాద్ వంటి ఏజెన్సీ జిల్లాలకు జిల్లా మలేరియా అధికారి, మలేరియా సబ్ యూనిట్ లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్లలో పర్యవేక్షించే 63 డిప్యూటీ డీఎంహెచ్‌ఓలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీలలో జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్లను తీసేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పీహెచ్ సీల్లో నాలుగవ తరగతి ఉద్యోగుల పోస్టులు తీసేసిన వారికే ఊడ్చేది, తూడ్చేది ఎవరనేది తెలియాలని ఎద్దేవా చేశారు. 24 గంటలు నడిచే పీహెచ్‌సీల్లో నైట్ వాచ్‌మెన్‌తో పాటు అనేక రకాల పోస్టులను తీసేశారని తెలిపారు. 1,217 పోస్టులను సూపర్ న్యూమరరీగా చూపిస్తూ రద్దు చేస్తే ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ ఏ విధంగా బలోపేతమవుతుందని ప్రశ్నించారు.

తప్పుదోవ పట్టిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

ఆరోగ్యానికి పెడుతున్న ఖర్చుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పుదోవ పట్టిస్తున్నాయని వారు విమర్శించారు. నీటి సరఫరా, పారిశుధ్యం, పౌష్టికాహారం కూడా ఆరోగ్య పద్దులో కలిపేస్తున్నదని వివరించారు. రాష్ట్రంలో అత్యధిక మందికి నేటికి నాణ్యమైన విద్య అందుబాటులో లేదని చెప్పారు. గర్భిణులను డోలీ కట్టి మోసుకుపోవడం ఇప్పటికీ అప్పుడప్పుడు జరుగుతూనే ఉన్నదని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు సరైన శిక్షణ లేని వారి వద్ద అనధికార వైద్యం చేసుకుని ప్రాణాల మీదకు తెచ్చు కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థ పటిష్టంగా లేని కారణంగా నగరాల్లోని పెద్దాస్పత్రులు, బోధనా స్పత్రుల వద్ద మితిమీరిన రద్దు రోజుకు 4 నుంచి 6 వేల వరకుంటున్నదన్నారు. సాలీన తెలుగు రాష్ట్రాల్లో 46 లక్షల కుటుంబాలు వైద్య ఖర్చుల కారణంగా మధ్య తరగతి నుంచి పేదరికంలోకి జారిపోతున్నాయని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 3 వేల జనాభాకు, మైదాన ప్రాంతాల్లో 5 వేల జనాభాకు ఒక సబ్ సెంటర్ ఏర్పాటు చేసి అందులో ఎంపీహెచ్ డబ్ల్యూ (ఎఫ్), ఎంపీహెచ్ డబ్ల్యూ (ఎం) పోస్టులు ఉండేలా చూడాలని ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ కమిటీ చెబు తున్నదని గుర్తుచేశారు. అయితే ఆ ప్రమాణాలకు భిన్నంగా జీవో 142లో 26 పీపీ యూనిట్లలో ఉన్న ఏఎన్ఎం పోస్టులను తీసేశారని విమర్శిం చారు. కొత్త సబ్ సెంటర్లను ఏర్పాటు చేస్తే 20 ఏండ్ల నుంచి పని చేస్తున్న ఏఎన్ఎం, సెకెండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయవచ్చని సూచించారు. రాష్ట్రంలో కొత్తగా 23 జిల్లాలు, 40 మండలాలు, జోన్లు, గ్రామ పంచాయితీలను పెంచిన సర్కారు జనాభా ప్రాతిపదికన ఏఎన్ఎం సబ్ సెంటర్లను ఎందుకు పెంచలేదని? వారు ప్రశ్నించారు.